17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
07 బుధవారం, ఆగస్టు 2024 పేజీలు: 08







## అన్నమయ్య జిల్లాలో అడ్డగోలుగా అమ్ముడుపోతున్న సబ్ రిజిస్ట్రార్లు
### కుప్పలు తెప్పలుగా కంప్లయింట్లు, కేసులు
### హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణపై బాధితులు హర్షం

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :అమ్మేది యజమాని కానప్పుడు ఆ డాక్యుమెంటుకు ఆమోదముద్ర వేసిన వాళ్లనే అమ్మినోళ్లుగా పరిగణించాల్సి వస్తుంది. ఈ లెక్కన చూస్తే అన్నమయ్య జిల్లాలో విలువైన ప్రభుత్వ, ప్రజల ఆస్తులతోపాటు దేవస్థానం భూములను కూడా సబ్ రిజిస్ట్రార్లే అమ్మేస్తున్నారు. ఏ ఒక్క ఆధారం లేకున్నా రిజిస్ట్రేషన్ చేసేసిన డాక్యుమెంట్లు, ఆన్లైన్లో ఒకరి పేరున్నా మరొకరి పేరుతో రిజిష్టరైన డాక్యుమెంట్లు కోకొల్లలుగా ఉన్నాయి. మరీ ఇబ్బందికరం అనిపిస్తే కనీసం రిజిస్ట్రేషన్ చేసే రోజైనా ఆన్లైన్లో పేరు పెట్టించుకోమని సబ్ రిజిస్ట్రార్లే సలహా ఇచ్చి మరీ రిజిస్ట్రేషన్ చేసేసిన దాఖలాలు కూడా అనేకం ఉన్నట్లు బాధితులు చెబుతున్నారు. ఇలాంటి రిజిస్ట్రేషన్లు ఆన్లైన్లో కూడా కనిపించవు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అవినీతి తహసీల్దార్ ఆఫీసులకు ఏ మాత్రం తీసిపోని స్థాయికి చేరింది. సబ్ రిజిస్ట్రార్లు ఆమోదముద్ర వేస్తున్న డాక్యుమెంట్లకు అనుగుణంగా ఆర్. హెచ్.లను కూడా మార్చేస్తున్నారని చాలామంది గగ్గోలు పెడుతున్నారు. రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అయితే ఓ చిరు ఉద్యోగి ఏ డాక్యుమెంటునైనా చించి జేబులో పెట్టుకుపోవడం, ఏ పేపరునైనా తెచ్చి రికార్డుల్లో అతికించడం అలవోకగా చేసేస్తుంటాడని బలమైన ఆరోపణలున్నాయి. అతను సబ్ రిజిస్ట్రార్ రైట్ హ్యాండ్ కావడంతో ఆడింది ఆటగా, పాడింది పాటగా సాగిపోతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యంత దయనీయమైన విషయం ఏమంటే ఈ అక్రమాలన్నీ చూడగానే అర్థమైపోతాయని, కానీ ఆ మాత్రం చూసే అధికారులు కూడా కరువైపోయారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ భూములను అమ్మేస్తున్న ఏపీఐఐసీ**

జిల్లాలో అక్కడక్కడా ఏపీఐఐసీ అనధికారిక ప్రాజెక్టులు నడుపుతోందన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇలాంటి ప్రాజెక్టులు కేవలం విలువైన భూములను అక్రమార్కులకు అప్పగించడానికే నడుపుతుంటారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. రాజంపేట మండలంలోని బోయినపల్లె వద్దనున్న కోట్లాది రూపాయల విలువ చేసే కొన్ని భూములను 22ఏ లోంచి తీసేయాలని ఏపీఐఐసీ కలెక్టరుకు లేఖ రాయడం, హక్కు పత్రాలు లేవంటూ ఆయన దానిని తిప్పి పంపడం, ఆ తర్వాత ఆ భూముల్లో కొన్ని రిజిస్ట్రేషన్ జరిగిపోవడం ఈ ఆరోపణలకు బలాన్ని చేకూర్చుతోంది. 7లో

## విచ్చలవిడిగా ప్రభుత్వ భూమి భూ బకాసురుల కబ్జా
### కబ్జాకు గురైన వందల ఎకరాలు భూమి
### కొండలు గుట్టలు పిండిని చేస్తున్న చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
### తప్పు చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు ఎమ్మెల్సీ భూమిరెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కదిరి రోడ్డు వెలమవారిపల్లె గ్రామ పరిసరాలలో విచ్చలవిడిగా ప్రభుత్వ భూమి భూ భూకభాసుల వలయంలో వందల ఎకరాల భూమిని స్వాహా చేస్తూ కొండలు గుట్టలు సైతం పిండి చేస్తున్న చోద్యం చూస్తున్న రెవెన్యూ సిబ్బంది అసమర్ధతపై టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమాల్లో భాగంగామంగళవారంవెలమవారిపల్లె లో వందల ఎకరాలు కబ్జాకు గురి అయిన భూములను పత్రిక మిత్రుల ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఆర్ఐ సుజిత్ వీఆర్వో నవ్య లతో సర్వే నెంబర్లను అడిగి తెలుసుకుంటూ ఇన్ని ఎకరాల కొండలు గుట్టల భూమిని సదును చేస్తూ ఉంటే మీరు ఏం చేస్తున్నారు అంటూ వారిని ప్రశ్నిస్తూ పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కబ్జాకు గురైన సర్వే నెంబర్ 239, లో 11 ఎకరాల 13 సెంట్లు, సర్వేనెంబర్ 229లో 12 ఎకరాల 39 సెంట్లు, సర్వేనెంబర్ 230 లో 29 ఎకరాల 12 సెంట్లు ఇంకా అనేకమైన సర్వేనెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూములను వందల ఎకరాలను భూ బకాసురులు కవళింపజేసి కొండలను సైతం పిండి చేసి ఆక్రమించుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం మున్సిపాలిటీ పరి ధిలో ఐదు కిలోమీటర్ల లోపు లో ఉన్న భూమిని ఇచ్చేందుకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీకి కూతవేటు దూరంలో ఉన్న వందల ఎకరాల భూములను భూ బకాసురులు ఆక్రమించుకొని చదును చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా అక్కడే ఉన్న చెరువును కూడా భూ బకాసురులు వదలకుండా ఆక్ర మించుకున్నారన్నారు. ఈ ప్రభుత్వ భూమికి కూతవేటు దూరంలో నంద్యాల బెంగళూరు హైవే రోడ్డు,బెంగళూరు ,అమ రావతి వెళ్లే హైవే రోడ్డు ఉన్నాయన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని భూ బకాసురులు ఆక్రమిం చుకొని చదును చేయడం జరిగిందన్నారు. ఆ ప్రభుత్వ భూములలో సర్వేలు కొలతలు వేసి రాళ్లు కూడా నాటించడం జరిగిందన్నారు. ఎవరైతే ప్రభుత్వ భూములను ఆక్రమణలు చేశారో వారిపై సమగ్ర విచారణ జరిపించి ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. 2000 సంవత్సరం నుండి ఇంతవరకు అసైన్మెంట్ కమిటీని జరగలేదని 7లో

## అభివృద్ధి, సంక్షేమానికి అందరూ పని చేయాలి
### ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి




వేంపల్లె, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంతో పాటు వేంపల్లె మండల అభివృద్ధి సంక్షేమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పని చేయాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ ఆర్ సభా భవనంలో ఎంపిపి లక్ష్మి గాయత్రీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారిగా సమీక్షా నిర్వహించారు. పులివెందుల నియోజకవర్గంలోని అన్ని సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. పులివెందుల ప్రాంత అభివృద్ధికి ఎక్కువ నిధులు తెప్పిస్తామన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో మంజూరైన 8 సబ్‌స్టేషన్‌లను కూడా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అవినీతిపై ఫిర్యాదు చేస్తే విచారణ చేస్తామన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ కాబట్టి ఆటంకం అనేది ఉండదని, త్వరలోనే వేంపల్లెలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంబిస్తామని చెప్పారు. అలిరెడ్డిపల్లి హైలెవల్ వంతెనను త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంట్రాక్టురుపై ఒత్తిడి తెచ్చి పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామీణా ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు పర్యటించి పారిశుధ్యంపై 7లో

## పీలేరు పంచాయతీలో మూడు కోట్ల రూపాయలు దుర్వినియోగం
### తేల్చి చెప్పిన ఆడిట్ అధికారులు

పీలేరు మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా నియోజకవర్గం కేంద్రమైన పీలేరు పంచాయితీలో సుమారు మూడు కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసినట్లు ఆడిట్ అధికారులు తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని వారు జిల్లా ఉన్నత అధికారులకు రిపోర్ట్ పంపించారు. 2021లో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలలో భాగంగా పీలేరులో కూడా ఎన్నికల జరిగాయి 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. 2021 లో జరిగిన పంచాయతీ ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయి పీలేరు పంచాయతీలు టిడిపి అభ్యర్థుల దరఖాస్తులను తీసుకోలేదు. దరఖాస్తుల స్వీకరణ ఆఖరి తేదీ తర్వాత రాత్రికి రాత్రి దరఖాస్తులన్నీ తారుమారు చేసి వైసీపీకి అనుకూలంగా మార్చుకున్న ఈ పంచాయతీ ఎన్నికలలో హబీబ్ భాషా , ఎస్ ఎండి షఫీ సాహెబ్ సర్పంచ్ పదవికి పోటీ పడ్డారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలు అనుసారం ఐదేళ్ల పాలనలో రెండున్నర సంవత్సరం హబీబ్ కు మిగిలిన రెండున్నర సంవత్సరం షఫీకు ఉండేటట్టుగా ఒప్పందం కుదుర్చుకున్నారు. హబీబ్ భాషా సర్పంచ్ అయిన తర్వాత జేఎల్ ఆర్ వరప్రసాద్ అనే వ్యక్తి కార్యదర్శిగా నియమితులయ్యారు. వీరిద్దరూ ఏకమై పంచాయతీ నిధులను అక్రమంగా దోచుకున్నారు. వీధిలైట్ల కొరకు, బ్లీచింగ్ పౌడర్ కు, పెనాయిల్, వాహనాలకు ట్రాక్టర్లకు డీజల్, పంచాయతీ పరిధిలో ప్రజలకు కావాల్సిన అవసరాలపై కావలసిన సామాగ్రిని తీసుకోకుండా బిల్లులను రాయించుకున్నారు. రెండు సంవత్సరాల తర్వాత వరప్రసాద్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రెడ్డి ప్రసాద్ రెడ్డి కార్యదర్శిగా వచ్చారు. ఇతను అప్పుడున్న సర్పంచ్ హబీబ్ భాష, ఉప సర్పంచ్ జీనత్ షఫీ వీరు ముగ్గురు పంచాయతీ నిధులను దోచుకోవడంలో భాగస్వాములు అయ్యారు. అడిగేవారు లేనందున పాలకవర్గంలోని వార్డు సభ్యులు కూడా నోరు మెదపలేదు. డివిజనల్ పంచాయతీ అధికారి అప్పుడప్పుడు 4లో

# ఆరోగ్య మాతను దర్శించండి దీవెనలు పొందండి

## సెప్టెంబర్ 7, 8 తేదీల్లో ఉత్సవాలు



కడప కల్చరల్ మేజర్ న్యూస్: నగరం లోని రైల్వే స్టేషన్ దగ్గర వెలసిన వేలంగిణి ఆరోగ్యమాత ఉత్సవాలు సెప్టెంబర్ 7, 8 తేదీల లో అంగరంగ వైభవంగా జరుగుతాయని ఈ మహోత్సవా లలో అందరూ పాల్గొని మరియ తల్లి ఆశీస్సులు పొందుకోవాలని, ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ రెవ ఫాదర్ ఎండి ప్రసాద రావు తెలిపారు.సోమవారం ఆరోగ్య మాత చర్చి నందు తిరుణాల గోడపత్రాలను మేత్రాసన కోశాధికారి ఫాదర్ సంబ టూరు సురేష్,కథిడ్రల్ విచారణ గురువు ఫాదర్ ఈరి మరియన్న, బిషప్ సెక్రటరీ ఫాదర్ లూర్దు,ఫాదర్ శౌరి, డాన్ బోస్కో రెక్టర్ ఫాదర్ జార్జి, ఫాదర్ సుధాకర్ ఆరోగ్య మాత పుణ్య క్షేత్రం సహాయ డైరెక్టర్ ఫాదర్ పిల్లి మహేష్, ఆరోగ్యమాత మదర్ జనరల్ సుపీరియర్ సెల్వి రాయప్పన్, చర్చి పెద్దలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎం డి ప్రసాద్ మాట్లాడు తూ,కడప అపోస్తులికా పాలన అధికారి మోస్ట్ రెవ బిషప్ డాక్టర్ గాలి బాలి ఆదేశాల మేరకు ఆరోగ్యమాత ఉత్సవాలు ఆగస్టు నెల 29వ తేదీ నుండి నవదిన పూజ ప్రార్థనలతో ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 29వ తేదీ పతాక ఆవిష్కరణ జరుగుతుందని ఇందులో ముఖ్య అతిథులుగా కర్నూలు మేత్రాసనులు మోస్ట్ రెవ డాక్టర్ బిషప్ గోరంట్ల జ్వనేష్, సెప్టెంబర్ 8న కడప అపోస్తులికా పాలన అధికారి మోస్ట్ రెవ బిషప్ డాక్టర్గాలిబాలి,హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమం లోచర్చి కమిటీ అధ్యక్ష, కార్యద ర్శులు ఆనందరావు, రాజన్, సభ్యులు, రాజేంద్ర కుమార్, రాజ్ కుమార్, ఏంజెలినా, శ్యామలమ్మ, హరి ప్రసాద్, మెథ్యు అశోక్,విక్టర్, జయరాజు,యూత్ కమిటీ సభ్యులు విన్సెంట్ ది పాల్ సంఘం, మరియదళం సంఘం, మౌలిక సంఘం సభ్యులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు

# మెగిసిన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు

## సీనియర్ నేత దాసరి రవిశంకర్




కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రారంభించి క్రియా శ్రీలక సభ్యత్వ కార్యక్రమం గత సోమ వారం 5 వ తేదీకి ముగిసిం దని పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత దాసరి రవిశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేశారని రవిశంకర్ తెలిపారు ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తం గా 10 లక్షల పైచిలుకు నాయకులు, కార్యకర్తలు అభిమానులు,వీర మహిళలకు సభ్యత్వాన్ని తీసుకున్నారని చెప్పారు. అన్నమయ్య,కడప జిల్లాల్లో 30 వేల సభ్యత్వాలు నమోదు అయ్యాయని తెలిపారు పులివెందుల నియోజకవర్గంలో 1053 జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను నమోదు చేసిన వాలంటీర్లకు అందుకు సహకరించిన జనసేన పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, వీర మహిళలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేసిన దాసరి రవిశంకర్ ధన్యవాదాలు తెలిపారు

# రేపు లక్కిరెడ్డిపల్లిలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం



కడప అర్బన్ మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి లోని న్యూ జనతా మందుల షాపులో ఆగస్టు 8వ తేదీన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహిస్తు న్నట్లు ప్రముఖ ఐవిఎఫ్ స్పెషలిస్ట్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వై.ప్రమోద తెలిపారు.మంగళవారం మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప నగరంలోని మాతృశ్రీ ఐ.వి.ఎఫ్ క్లినిక్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరానికి విచ్చేసే వారిని ఉచితంగా పరీక్షించి అవసరమైన మందు లను ఉచితంగా ఇస్తారన్నారు. శిబిరానికి వచ్చే వారు తమ వెంట పాత రిపోర్టులను తీసుకురావాలన్నారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చే వారికి 30 రోజులపాటు మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్లో ఉచిత ఓపి సౌకర్యం ఉంటుం దన్నారు. ఐవిఎఫ్, ఐయుఐ తదితర చికిత్సలలో రాయితీ ఉంటుందని చెప్పా రు. లక్కిరెడ్డిపల్లి పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పేదల గుడిసెలకు పెట్రోల్ పోసి నిప్పంటించిన బద్వేల్ తాసిల్దారుపై మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేస్తాం



గోపవరం మండలం మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలో వివిధ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదలు గూడు లేక అవస్థలు పడుతుంటే వారికి అండగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిలిచి భూ పోరాటం ద్వారా గుడిసెలు వేయిస్తే అది చూసి కడుపు మండిన ఆ ప్రాంతంలోని పెత్తందారులు అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులు అందరూ ఏకమై ఎలాగైనా ఈ గుడిసెలు తొలగించాలని కంకణం కట్టుకొని గత ఒకటిన్నరకి నెలకాలంగా సర్వే నెంబరు 15 80 గుడిసెలు వేసుకున్న పేదలపై అర్ధరాత్రి 12 గంటల సమయంలో రెవిన్యూ సిబ్బంది పోలీసులు మంది మార్బలంతో జెసిబి లతో గుడిసెలకు పెట్రోల్ పోసి నిప్పంటించడం దుర్మార్గపు చర్య అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఖండించారు మంగళవారం కాలి బూడిదైన గుడిసెలను ఆయన బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... భాకరాపేట డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో పేదల గుడిసెలు వేసుకుంటే వాటిని ఏ విధంగా అయినా తొలగించాలని ఆ చుట్టుపక్కల భూములకు విలువ తగ్గుతుందని అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయ కులు సిండికేట్ అయినారు కిందిస్థాయి రెవిన్యూ అధికారులు మొదలు కొని పై స్థాయి వరకు పెద్ద మొత్తంలో డబ్బులు ముట్ట చెప్పడంతో రెవెన్యూ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని దీనికి ప్రధానమైన కారణం వీఆర్వో సుధాకర్ భూకబ్జాదారులతో చేయి కలిపి ఈ తంతు కొనసాగిస్తున్నాడని కొత్తగా వచ్చిన తాసిల్దారు తన ప్రతాపం చూపించాలని గుడిశవాసులను భయభ్రాంతు లకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నాడని కనీసం మానవత్వం కూడా మరిచిపోయి పేదలను పిలిచి మాట్లాడాల్సింది పోయి ఉన్నపలంగా ఎలాంటి నోటీసులు లేకుండా హెచ్చరికలు జారీ చేయకుండా రాత్రిపూట దొంగలుగా వచ్చి గుడిసెను కూల్చి కాల్చివేయడం అవివేక చర్య అని నిజంగా ఈ రెవెన్యూ అధికారులకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే విద్యానగర్ నుంచి బైనపల్లి వరకు కబ్జా అయిన ప్రభుత్వ భూములను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు వీఆర్వో సుధాకర్ ఏకంగా తానే బోర్డు పెడతాడు తానే కంచేస్తాడు వీరి వ్యవహారం ఏ విధంగా ఉందంటే కంచే చేను మేస్తే కాచే వాడెవరు అన్న చందంగా ఉందని ప్రభుత్వం రక్షించాల్సిన రెవిన్యూ అధికారులు భూ కబ్జాదారుల కబంధహస్తాల్లో ఇరుక్కుపోయి బక్షించడానికి ప్రయత్నిస్తున్నారని తిరిగి మళ్లీ పేదల జోలికి వస్తే ఎన్నిసార్లు కూల్చినా కాల్చినా ఉంటే భూమి తల్లి ఒడిలో ఉంటాం లేకుంటే జైల్లో ఉంటాం తప్ప పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదని వారు హెచ్చరించారు బద్వేల్ మండలంలో పలు గ్రామాలలో భూ సమస్య అధికంగా ఉందని వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేసినప్పటికీ వారి జోలికి పోయిన దాఖలాలు లేవన్నారు పేదవాడు రెండు సెంటు ఇట్టి స్థలం ఆక్రమించుకుంటే ఆగమేఘాలపైన పోలీసులతో భయభ్రాంతుల కు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని అందుకే పేదల గుడిసెలను కూల్చి కాల్చివేసిన బద్వేల్ తాసిల్దార్, వీఆర్వో సి ఐ ల పైన మానవ హక్కుల సంఘానికి, ఎస్సీ ఎస్టీ కమిషన్కు, హైకోర్టును ఆశ్రయిస్తామని అదేవిధంగా త్వరలో భూ పోరాటాలు చేసిన పేదలకు పట్టాలు ఇవ్వాలని నియోజకవర్గ వ్యాప్తంగా భూములను కాపాడాలని జిల్లా స్థాయి సదస్సు నిర్వహించి అనంతరం దీక్షలు సైతం చేయడానికి ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కళ్ళు తెరచి పేదలకు న్యాయం చేస్తే బాగుంటుందని అట్లు కాకుండా ఐదు సంవత్సరాల పరిపాలనలో ఉండే అధికార పార్టీ నాయకులు మాటలు వింటే గత గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులకు పట్టిన గతే వీరికి పడుతుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, బద్వేల్ మండల రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానియేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య విజయమ్మ నాయకులు సుధాకర్ లక్ష్మమ్మ పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

## వైద్యాధికారి డాక్టర్:శ్రావణ్ కుమార్ రెడ్డి



తొండూరు మేజర్ న్యూస్ తొండూర్ మండలం సంత కొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆశా డే నిర్వహించడం జరిగినది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత గురించి తెలిపారు. ఆశా కార్యకర్తలు నవజాత శిశువుల బాలింతల గృహ దర్శనములలో చేయు పరీక్షల గురించి హెచ్.బి.వై.సి.లో పిల్లలకు అందజేయ వలసిన సేవల గురించి తెలిపారు. ఆశా కార్యకర్తలు కిల్ కారీ సేవలగురించి గర్భవతులకు పాలిచ్చు తల్లులకు అవగాహన కల్పించాలని డాక్టర్ తెలిపారు. సబ్ యూనిట్ సిద్దయ్య మాట్లాడు ప్రతి అరోగ్య కార్య కర్త తమ పరిధిలోని ప్రతి గ్రామమును, ప్రతి ఇంటిని తప్పకుండా దర్శించి జ్వరాలు ఉన్న వారిని గుర్తించి తప్పని సరిగా రక్తపరీక్ష చెయ్యాలని అని, ప్రతి శుక్రవారం డ్రైడై నిర్వహించాలని, మంచి నీటి నిల్వలలో పెరిగే అనాఫిస్ దోమ మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తుంది. ఇంటి పరిసరాల్లోని చిన్న చిన్న నీటి నిల్వలలో పెరిగే ఎడిస్ దోమ డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధిని వ్యాప్తి చేస్తుంది. మురికి నీటి నిల్వాలలో పెరిగే కులెక్స్ దోమ బోదవ్యాది, మెదడు వాపు వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. లార్వా సర్వే ప్రతి శుక్రవారం నిర్వహించి, దోమ లార్వా దశలోనే అంతం చేస్తే దోమల వృద్ధిని అరికట్టవచ్చని సిద్దయ్య అన్నారు. కార్యక్రమంలో అరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం. పి.హెచ్.ఎన్.సుభద్రమ్మ పాల్గొన్నారు.

# నేటి నుంచి హర్ ఘర్ తిరంగా

రాజంపేట, మేజర్ న్యూస్ రాజాధికా అమృత మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ వరకు జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ. ఈనెల 6న హార్బర్ తిరంగా కార్యక్రమం పై ఎగ్జిబిషన్, 7న ర్యాలీలు, 8న డ్రాయింగ్ పెయింటింగ్ చర్చ వేదికలు పోస్టర్ మేకింగ్ జంగిల్స్ రూపొందించడంపై పోటీలు నిర్వహించాలని తెలిపారు. 9న సాంస్కృతి కార్యక్రమాలు 10న స్వాతంత్ర సమరయోధుడు వి.వి గురించి జయంతి నిర్వహణ, సాయంకాలం హారతులు 11న వారసత్వ నడకలు, 12న క్రీడా పోటీలు 13న జాతీయ పతాకంతో సెల్ఫీ దిగుట తదితర దేశ సమగ్రత జాతీయభావం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు వచ్చాయని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై మువెన్నెల జెండా రెపరెపలాలే చర్యలు చేపట్టాలన్నారు .ప్రజలంతా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సచివాలయ ఉద్యోగుల సంఘం వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసోషియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సిద్దేశ్వర రెడ్డి నియామకం



కలసపాడు మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయి సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సచివాలయ ఉద్యో గుల సమస్యల పరిష్కార వేదికగా ఏర్పాటుచేసిన సచివాలయ ఉద్యోగుల కమిటీ సమావేశం మంగళ వారం విలేజ్ వార్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వై.రత్నం పుట్టి, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యో గుల హక్కుల సాధనకోసం వారి సమస్యల పట్ల ఎప్పటికప్పుడు అందుబాటు లో ఉండి రాష్ట్ర నాయకత్వం ప్రతి ఉద్యోగికి అండగా ఉంటుందని వారు తెలిపారు. బద్వేల్ నియోజక వర్గంలోని కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె సచివాలయం లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సిద్దేశ్వరరెడ్డిని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించడం పైమండలంలోని గ్రామ వార్డు స్థాయిలో ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు.

# స్మశానం ఆక్రమిస్తే కఠిన చర్యలు



పుల్లంపేట ,మేజర్ న్యూస్ అ ప్ప య్య రా జు పే ట , పెరియవరము గ్రామంలో సర్వే నంబర్ 426 లో 2.05 ఎకరాల స్మశాన భూమిని సర్వే చేసి రెవిన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేశారు. గ్రామంలో స్మశా నము అన్యాక్రాంతం అయినదని గ్రామ సభ్యులు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టంలో ఫిర్యాదు చేశారు. ఆ సమస్యని ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజల సమక్షంలో పరిష్క రించారు. సర్వే చేసిన హద్దులను ఎవరైనా ధ్వంసం చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో అరుణ్ కుమార్ రాజు, టిడిపి గ్రామ ఇన్చార్జ్ అనుపాలి చంద్ర, హరి ప్రసాద్, శ్రీని వాసులు రాజు, భరత్, పృథ్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com
07 బుధవారం, ఆగస్టు 2024

# రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి

## మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి



చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని పంటలు సాగు చేస్తున్న ప్రతీ రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ముండ్లపల్లి, శివాలపల్లి, రామనపల్లి, రాచినాయిపల్లి,దుగ్గనపల్లి గ్రామాల్లో మినుము పంటలు సాగుచేస్తున్నారని ఖరీఫ్ 2024 సంవత్సరానికి ఈ-పంట నమోదు కార్య క్రమాన్ని మండల వ్యాప్తంగా మొదలు పెట్టడం జరిగిందన్నారు.పంట సాగు చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ-పంట నమోదు కొరకు సంబంధించి రైతులు సమీప రైతు భరోసా కేంద్రాల్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుం దని తెలిపారు. ముందుగా పంటలు వేసుకున్న రైతులు త్వరగా పంట నమోదు చేసుకోవాలని పంట నమోదు చేసుకున్న వారికి పంట కు భీమా వర్తిస్తుందన్నారు.భిమాతో పంట నష్ట పరిహారంతోపాటు సున్నా వడ్డీ రాయితీ పొందవచ్చన్నారు. కార్య క్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇందిర పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ మంగళవారం టేకూరుపేట, నరసాపురం, కలసపాడు, ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. టేకురుపేట ఆరోగ్య కేంద్రంలో ఆశలకు, ఏఎన్ఎంలకు విధినిర్వహణ పై దిశ నిర్దేశం చేశారు. పిహెచ్‌సిలోని అన్ని రికార్డులను పరిశీలించారు. ల్యాబ్, ఫార్మసీ కాన్పుల గదిని పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.తల్లి పాల వారోత్సవాలలో భాగంగా ఆయన మాట్లాడుతూ తల్లి జన్మనిచ్చిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు ఇవ్వాలని, ముర్రుపాలు బిడ్డలకు అమృతంలాంటివని మరియు సంజీవినితో సమానమన్నారు. ప్రతి తల్లి కనీసం ఆరునెలల వరకు బిడ్డకు పాలు ఇవ్వవలెనని తెలియచేసారు. బిడ్డ ఎదుగుదలకు బాగా ఉపయోగపడుతాయని, తల్లిబిడ్డ అనుబంధం బాగా ఉంటుంది అని చెప్పారు. ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించాలి అన్నారు. కార్యక్రమంలో జిల్లా గణాంకాధికారి రమేష్ రెడ్డి, అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకట్ రెడ్డి,డాక్టర్ కరిష్మా, హెల్త్ ఎడ్యుకేటర్ సాదు వెంకటేశ్వర్లు , పిహెచ్‌సి సూపర్వైజర్స్,ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ నిర్మాణ పనులు పరిశీలించిన బీటెక్ రవి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందులలోని నాలుగు రోడ్ల కూడలి గాంధీ సర్కిల్ వద్ద శరవేగంగా పూర్తవుతున్న అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి పరిశీలించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇచ్చిన ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకంలోని ఐదు రూపాయలకే భోజన పథకం అన్నా క్యాంటీన్‌లి ను లిఆగస్టు 15వ తేదీనలి రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వంద అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం జరిగింది. వాటిలో భాగంగా ఆగస్టు 15 నుంచి పులివెందులలో అన్నా క్యాంటీన్ ప్రారంభించడానికి లిపులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి లి మరియూ కూటమి నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. అన్న క్యాంటీన్ ప్రారంభించడం వల్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి పులివెందులకు వివిధ రకాలైన పనులపై వచ్చే ప్రజలకు కార్మికులకు చాలా మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి,తూగుట్ల మధుసూదన్ రెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అంకన్న




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం పథకాన్ని ఏర్పాటు చేయాలని పిడియస్‌య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అంకన్న డిమాండ్ చేశారు మంగళ వారం నాడు కడప నగరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం పథకం తిరిగి కొనసాగించాలంటూ విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా అంకన్న మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం విద్య, వైద్యం ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని అలా చేస్తే తగిన మూల్యం చెల్లిం చాల్సి ఉంటుందని హెచ్చరించారు వైసిపి ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పథకాన్ని పూర్తిగా రద్దు చేసిందని చెప్పారు గ్రామీణ ప్రాంతాల చెందిన పేద బడుగు బలహీన విద్యార్థులు కళాశాలలకు సమయానికి ఉదయం గంట, రెండు గంటల ముందే ఇంటి నుంచి బయలు దేరతారని, తిరిగి ఆలస్యంగా ఇల్లు చేరుతుంటారు. బస్సులు సమయానికి లేకపోవడం, కొన్నిసార్లు హడా వుడిలో ఇంటి వద్ద ఉదయం అల్పాహారం తీసుకో కుండానే కళాశాలకు వెళ్తుంటారని అలాంటి వారికోసం మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయా లని కోరారు. కార్యక్రమంలో పిడియస్‌యు జిల్లా నాయకులు మణికంఠ, నాయక్, హేమంత్ సురేంద్ర, అశోక్, అల్లా బకాష్, శ్రీనివాసులురెడ్డి, హరి, నరేష్, శ్రీను, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీటెక్ రవి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం టిడిపి కార్యాలయం లో బీటెక్ రవి ప్రజల నుండి పలు వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై తమ సమస్యలను సావధానంగా విని సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు అనునిత్యం సేవలు చేసేందుకు సిద్ధంగా ఉంటానని, ఆగస్టు 15వ తారీకు పులివెందులలో గాంధీ రోడ్ సర్కిల్ వద్ద పేద ప్రజలు కడుపునిండా తక్కువ అమౌంట్ కడుపు నింపే ప్రయత్నాల్లో భాగంగా అన్న క్యాంటీన్ ప్రారం భించేందుకు సర్వం సిద్ధం చేయడం జరుగుతుందని, పేద ప్రజల అభ్యున్నతికి చంద్రబాబు ఎంతో కృషి చేయడం జరుగుతుందని, రాష్ట్ర అభివృద్ధి ఒక చంద్రబాబు తనే సాధ్యమవుతుందని, రానున్న రోజులలో పులివెందుల అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కార్య క్రమంలో టిడిపి నాయకులు కార్య కర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో గొర్రెల సంరక్షణ



తొండూరు మేజర్ న్యూస్ పాడిపరిశ్రమ తరువాత అత్యంత ఆదరణ పొందిన వ్యవసాయ అనుబంధరంగం జీవాల పెంపకం. ఒకప్పుడు కుల వృత్తిగా ఉన్నా ప్రస్తుత వాణిజ్య సరళిలో చాలా మంది జీవనోపాధి కోసం గొర్రెల ఫారాలు ఏర్పాటు చేస్తున్నారు. రైతులు తమకు ఉన్న వనరులను బట్టి ఆరుబయట మేసే సంప్రదాయ విస్తృత పద్ధతిని అలాగే షెడ్‌ల లో ఉంచి మేపే పాక్షిక సాంప్రదాయ పద్ధతులను పాటిస్తున్నారు. వర్షాకాలంలో గొర్రెల పెంపకందారులకు కొంత గడ్డుకాలమే. ముఖ్యంగా ఆరుబయట తిరిగే జీవాలు పచ్చిగడ్డిని తింటూ, గుంటలలోని నీటిని తాగుతూ, తొలకరి జల్లులకు తడుస్తూ ఉంటాయి. ఇలాంటి సమయంలో జీవాలు పలురకాల రోగాలకు గురౌతాయి. చిటుక రోగం, గాలికుంటు, నీలినాలుక, పిపిఆర్ వంటి రోగాలు వచ్చి జీవాలు చనిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వీటి నుంచి జీవాలను రక్షించడానికి యజమానులు పలురకాల జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. చిటుకువ్యాధి: సంప్రదాయ పద్ధతిలో మేసే గొర్రెలకి మేత పుష్కలంగా దొరికినా వ్యాధులు సోకే అవకాశం కూడా ఎక్కువే ఉంటుంది. వర్షాకాలంలో తొలకరి జల్లులకి మొలచిన గడ్డి తిని చిటుకు వ్యాధి సూక్ష్మజీవి (బ్యాక్టీరియా) క్లోస్ట్రిడియం పెర్ఫ్రింజెన్స్ టైప్-డి ద్వారా వస్తుంది. అన్ని వయసు గొర్రెలు ఈ వ్యాధికి గురవుతాయి. అందువలన తొలకరి జల్లులు కురిసే ఒక నెల ముందు చిటుకు వ్యాధి టీకాను గొర్రెలకు వేయించడం ద్వారా ఈ వ్యాధి నుంచి గొర్రెలను కాపాడవచ్చు.

# రీజినల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులును కలిసిన ఏపియన్జిజివో నాయకులు



కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్ కడప రీజినల్ డైరెక్టర్ అఫ్ హెల్త్ అధికారి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శ్రీనివాసులును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపియన్జిజివో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసుల, జిల్లా కార్యదర్శి డి రవికుమార్, జిల్లా నాయకులు శ్రేను, బాల పుల్లయ్య,సిటీ అధ్యక్షులు చిన్నయ్య,కార్యదర్శి సైలెశ్వేర్ రెడ్డి సిటీ ఉపా ధ్యక్షులు పద్మనాభం, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు జోతి, ఉమెన్ వింగ్ నాయకులు గౌరీ, జోతి, సుహాసిని, నిర్మల, అందరూ ఆర్‌డిని కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సిబ్బందికి అన్ని క్యాడర్స్ వారిని సీనియర్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని కోరగా, ఆర్‌డి పరిశీలించి ప్రమోషన్స్ కలిపిస్తాన్నారు

# పౌష్టికాహార లోపం లేని సమాజం కోసం పనిచేయాలని



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మాతృ శిశు మరణాలు, పౌష్టికాహర లోపం లేని సమాజం కోసం అందరూ పనిచేయాలని మంగళవారం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరిగిన ఆశా మీటింగ్ నందు వైద్య ఆరోగ్య శాఖ డిపీయంఓ డాక్టర్ శశిభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్య కార్యక్రమాల పట్ల ప్రజలను చైతన్య పరచాలని తల్లి పాల వలన కలుగు లాభాలను వివరిం చాల ని, వారం వారం డ్రై డే పాటింపచేసి దోమల పెరుగుదలను ఆపాలని మాన సిక ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్బంగా ప్రజలందరికి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని మానసికంగా బాధపడేవారిని గుర్తించి వారికి మానసిక వైద్యుల దగ్గర చికిత్స చేయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధి కారి డాక్టర్ శ్రీనివాస్ సీహెచ్‌ఓ కృష్ణమ్మ సూపర్వైజర్స్ బి ఏ వరప్రసాద్ చంద్ర కళ ఆప్తాల్మిక్ ఆఫీసర్ తేజ హెల్త్ అసిస్టెంట్లు సీహెచ్‌ఓలు ఏయన్‌యం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవిత్వమే ఊపిరిగా శివారెడ్డి జీవితం



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ప్రముఖ విప్లవ కవి కె.శివారెడ్డి 81వ జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేం ద్రం సహాయపరిశోధకులు డా.చింతకుం ట శివారెడ్డి మాట్లాడుతూ కె.శివా రెడ్డి విప్లవకవిత్వానికి వచన కవిత్వాన్ని వాహికగా స్వీకరించినా వారి కవితలు సుదీర్ఘంగా వుంటాయన్నారు. సామాజిక అంశాల్ని ఆయన పదేపదే ఆలోచించి అక్షరాలుగా మలచారన్నారు. ఆయన సాంస్కృతిక రంగంలో కవిత్వాన్ని ఆయుధంగా చేసి సామాజిక విధ్వంసాలమీద ఎక్కుపెట్టారన్నారు. ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని, కొత్త ఊపిరితో సరికొత్త ఊపుతో కవిత్వాన్ని శ్వాసించినా, నేడు ఆధునిక కవిత్వాన్ని శాసిస్తున్న మహాకవి శివారెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు జి హరి భూషణ్‌రావు, జూనియర్ అసిస్టెంట్ ఎం.మౌనిక, సిబ్బంది నీల కంఠేశ్వర్, సుమతి, హరి, పాఠ కులు అనిల్, మహేష్, షేక్ షావల్లి, ప్రసాద్, రేవంత్, శ్రీకర్, చరణ్‌కుమార్ పాల్గొన్నారు

# చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ముక్కావారి పల్లి గ్రామంలోని చెత్త నుండి సంపద కేంద్రమును ఎంపీడీవో కుళాయి స్వామి పరిశీలించారు చెత్త నుండి సంపద కేంద్రాలను ఉపయోగించుకుని తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి చెత్త నుండి సంపద కేంద్రాలకు తరలించి గ్రామాల్లోని వీధులను పరిశీలన శుభ్రంగా ఉంచాలని పరిశుద్ధ కార్మికులంతా కూడా క్రమం గ్రామ వీధుల్లోని ప్రతి గృహం నుండి చెత్తను సేకరించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేం దుకు పూర్తిస్థాయిలో బాధ్యత వహించి పనిచేయవలసిన పారిశుద్ధ్య కార్మికుల పైన ఉందన్నాంకార్యక్రమంలో ఈవోపీఆర్డి పంచాయతీ సెక్రటరీ శివప్రసాద్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఇకనైనా కుటిల రాజకీయాలకు స్వస్తి పలకాలి

## టిడిపి తోనే దళితులకు సముచిత గౌరవం

## వైసిపి నేతలను హెచ్చరించిన తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : వైకాపా నేతల అవినీతి అక్రమాలు బయటపడతాయనే ఉద్దేశంతోనే మునిసిపల్ కమిషనర్ చేత వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన తెలుగుదేశం నాయకులపై ఎస్సీ, ఎస్టీ,అట్రాసిటీ కేసులు పెట్టించారని తన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈసందర్భంగా ఆయన తెలియజేశారు. వైకాపా అసమర్ధ పాలన వలన వాళ్ళ యొక్క అరాచకాలను కప్పిపుచ్చుకోవడానికి అనేక రకాలుగా వివాదాలు సృష్టిస్తున్నారన్నారు.వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక చట్ట ప్రకారం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించకు కూడదని చట్టం ఉన్నప్పటికీ వైకాపా నాయకులు అరాచకత్వంతో పోలీసులచే భయపెట్టి,ఉద్యోగస్తులను పక్కనపెట్టి వాళ్లకి సంబంధించిన వాళ్లకి ఉద్యోగంలో పెట్టుకున్నారన్నారు. ఆన్లైన్ వెబ్ సైట్ ఉద్యోగుల పేర్లు ఉన్నప్పటికీ,కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటికైనా మమ్మల్ని ఉద్యోగం లోకి తీసుకోండినని ఉద్యోగులు కోరితే,బాధితుల తరపున తెలుగుదేశం పార్టీ నాయకులు బాధితులతో కలిసి కమిషనర్ దగ్గరికి వెళ్ళగా బాధితులు కడుపు మంటతోనే కమిషనర్ని చుట్టుముట్టి ప్రశ్నించారన్నారు. అదేవిధంగా కమిషనర్ అనారోగ్య పరిస్థితుల కారణంగా పోలీసులను పిలవగా పోలీసు సమక్షం లోనే సంప్రదింపులు జరిగాయని,పై స్థాయి అధికారులు ఆదేశిస్తే తిరిగి విధుల్లోకి తీసుకుంటానని కమిషనర్ తెలియజేశారు అన్నారు. జరిగిన ఉదంతం పై వైకాపా నాయకులు కులం రంగు పులిమి, వైకాపా రాజకీయ పప్పం గడుపుతుందన్నారు. బాధితుల తరపున ప్రశ్నించామే తప్ప, తెలుగుదేశం పార్టీ తరపున ప్రశ్నించలేదన్నారు.బాధితుల్లో కూడా ఎక్కువ మంది ఎస్సీలే ఉన్నారన్నారు. ఉద్యోగాల నుంచి తొలగించిన ఎస్సీలకు మద్దతుగా అప్పుడేందుకు పోరాటం చేయలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. నిన్నటి సంఘటనలో ఉద్యోగాలు కోల్పోయిన వారిలో ఎస్సీలు కూడా ఉన్నారని, వారు కూడా మున్సిపల్ కమిషనర్ను ప్రశ్నించి న్యాయం చేయాలని కోరారన్నారు.ఈ విషయాలు తెలియని వైకాపా నాయకులు చేసిన కుల రాజకీయం బెడిసి కొట్టిందన్నారు. వైకాపా నాయకులు చేసిన తప్పిదాల వల్లే వివాదాలు తలెత్తుతున్నాయని, ఇప్పటికైనా పద్ధతిగా నడుచుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు



ఎదుర్కొంటారని ఎటువంటి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీతోనే ఎస్సీ ఎస్టీలకు గుర్తింపు, అనవసరమైన రాద్ధాంతం చేయొద్దని,జాగ్రత్తగా ఉండాలని వైకాపా నేతలకు తెలియజేశారు. అకుంఠిత దీక్షతో ప్రజా పరిపాలన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడిపరిపాలన సాగిస్తుంటే,ఇటు అభివృద్ధిని అటు సంక్షేమాన్ని రెండు కాళ్లపై నడిపిస్తూ,ప్రజారంగకంగా పరిపాలన సాగిస్తుంటే ఓర్వలేకే తెలుగుదేశం పార్టీపై కులం మూసుకులో బురద చల్లుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మిక మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట మండల పార్టీ అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, రాజంపేట క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య,పార్టీ లీగల్ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ - పంట నమోదుపై రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణ

### - సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్



మదనపల్లె,మేజర్ న్యూస్ : రైతు సేవా కేంద్ర సిబ్బందికి ఈ - పంట నమోదుపై శిక్షణ కార్యక్రమం మంగళవారం మదనపల్లి వ్యవసాయాధికారి కార్యాలయం నందు క్షేత్రస్థాయి శిక్షణ ఇవ్వడం జరిగిందని సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్ తెలిపారు.ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు ఈ - పంట నమోదు ఎంత ప్రాముఖ్యతో ఇన్ పుట్ సబ్సిడీ మరియు ఉచిత పంటల బీమా,విత్తనాల కొనుగోలు,ధాన్యం కొనుగోలు వంటి వాటికి ఈ పంట నమోదు తప్పనిసరని తెలిపారు.ఈ పంట నమోదులో ప్రతి ఒక్క రైతును తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు.ఈ పంట నమోదును ప్రభుత్వము ప్రామాణికంగా తీసుకొని ఇన్పుట్ సబ్సిడీ,ఉచిత పంటల బీమా మరియు ఇతర ప్రభుత్వ ధాన్యము,విత్తనాల కొనుగోలు చేయ బడుతాయని, రైతులు ఈ - పంట నమోదు వారి రైతుసేవాకేంద్రంలో సెప్టెం బర్ నెలాఖరు లోగా చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి వ్యవసాయ అధికారి జి.యన్.నాగ ప్రసాద్,సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్, ఉద్యానశాఖ అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి మరియు ఏఎస్ఓ సురేష్ మరియు రైతు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## రిమ్స్ లో బాలనాగిరెడ్డి నియంత్రత్వ ధోరణికి స్వస్తి పలకాలి

### ప్రభుత్వాలు మారినా మారని కాంట్రాక్టర్ తీరు

### బాలనాగిరెడ్డి పైమంత్రి కి ఫిర్యాదు



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: రిమ్స్ కాంట్రాక్టర్ బాలనాగిరెడ్డి నియంత్రత్వ ధోరణికి స్వస్తి పలకాలని బిజెవైఎమ్ జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ డిమాండ్ చేశారు.రిమ్స్ సర్వజన ఆసుపత్రి ని మంగళవారం అయన పరిశీలించారు. పలు సమస్యల పై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ కి ఫిర్యాదు చేయనున్నామని తెలిపిన బిజె వైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్. ప్రభుతం మారినా కొన్ని చోట్ల మాజి ముఖ్యమంత్రి ఫోటోలు తియని రిమ్స్ అధికారులు. వైసిపీ కాంట్రాక్టర్ కనుసన్నల్లో రిమ్స్ కాంట్రాక్ట్. వెంటనే జగన్ ఫోటోలు తొలగించాలన్నారు. ప్రధాని మోడీ ప్రస్తుత సిఎం,డిప్యూటీ సిఎంల ఫోటో లు పెట్టాలని డిమాండ్ చేశారు.రిమ్స్ కాంట్రాక్టర్ బాలనగిరెడ్డి గత 20 ఏళ్లుగా రిమ్స్ కాంట్రాక్టు చేస్తూ రిమ్స్ సర్వజన ఆసుపత్రిలో పాగా వేసి బాలనాగిరెడ్డి కనుసన్నల్లో పెట్టుకుని కోట్లకు పడగలెత్తారని బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయఆరోపించారు. బాలనాగిరెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## గర్భవతులకు అందించే సేవలపై అవగాహన




కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము అగాడి వీధి, కడప నందు ఆరోగ్య కార్యకర్తలకు, ఆశాలకు ఆశా దే సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశము నందు డెమో భారతి గర్భవతులకు అందించే సేవల గురించి ఆశా కార్యకర్తల విధి-విధానాల గురించి తెలియజేయడం జరిగినది. మాతృ మరణములు, శిశు మరణములు సంభవించకుండా ఉండాలంటే కిల్కారి (చిన్నారి చిరునవ్వు) సేవల గురించి అవగాహన కల్పించవలెనని, కిల్కారి సేవలు అంటే గర్భవతి అయిన 12వ వారం నుండి ప్రసవం అయ్యేవరకు మరియు ప్రసవము అయిన తరువాత బిడ్డకు ఒక సంవత్సరం వచ్చే వరకు అందించే సేవలు గురించి వారమునకు ఒకసారి చొప్పున 72 వారములకు 72 సార్లు ఫోన్ ద్వారా గర్భవతులు మరియు తల్లులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, పోషక విలువలు, కుటుంబ నియంత్రణ పద్ధతులు మరియు వ్యాధి నిరోధక టీకాల గురించి తెలియజేయడం జరుగుతుంది. ప్రతి గర్భవతి తమ ఏ.ఎన్.ఎం దగ్గర పేర్లు నమోదు చేయించుకొన్నచో, ఆ గర్భవతి యొక్క పేరు, ఫోన్ నెంబరు ఆర్.సి. హెచ్ పోర్టల్ నందు నమోదు చేయబడుతుంది. ఆ ఫోన్ నెంబర్ కు వారమునకు ఒకసారి కిల్కరి సేవలు గురించి తెలియచేస్తారు. పాలేశ్వర రావు లీగల్ కన్సల్టెంట్ బేటి బచావో- బేటి పడావో గర్భస్థ పిండం చట్టం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ సమావేశము నందు డాక్టర్ శ్రావణి, ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ తల్లిపాల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ఈ సమావేశమునకు సిహెచ్ వో పుల్లయ్య ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సు



మైలవరం మేజర్న్యూస్ : మైలవరం జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల వివాహ చట్టం, బాల్య వివాహం వలన కలిగే నష్టాలతో పాటు, బాలలకు సంబంధించిన చట్టాలు , బాలలు ఎటువంటి సమస్యలో పడుకోకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహన ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మైలవరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో సోషల్ మీడియా పిల్లలు పెద్దలపై చాలా ప్రభావితం చేస్తుందని సెల్ ఫోన్స్ మంచి కోసమే ఉపయోగించాలని వాటికి బానిసలు కాకూడదని విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుటకు మాత్రమే సెల్ ఫోన్స్ వాడాలని వాటిపట్ల జాగ్రత్త వహించాలని పిల్లలు క్రమశిక్షణతో ఉన్నప్పుడే మంచి భవిష్యత్తును అందుకుంటారని తెలియజేశారు. కడప జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ పిల్లలందరూ ఇప్పటినుంచే ఒక గోల్ ఏర్పరచుకోవాలని,,ఆ దిశగా కృషితో ముందుకు వెళ్లాలని ఉజ్వల భవిష్యత్ అందుకోవడానికి చేసే ప్రయత్నంలో ముఖ్యంగా మంచి స్పర్శ చెడు స్పర్శ పై అవగాహన కలిగి ఉండాలని ఏదైనా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఎదురైనప్పుడు తమకు నమ్మకస్తులైన వారితో వెంటనే తెలియజేయడం ద్వారా రక్షణ పొందుతారని అదేవిధంగా ఆడపిల్లలకి బాల్య వివాహం ఒక అడ్డంకిగా మారుతుందని ఇలాంటి పరిస్థితిని పిల్లలే స్వతహాగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి,ఒప్పించి బాల్య వివాహాలను వ్యతిరేకించాలని లేనిపక్షంలో 1098, 100, హెల్ప్ లైన్ నెంబర్లకి కాల్ చేసి రక్షణ పొందాలని ప్రతి ఒక్కరు ప్రస్తుత సమాజంలో ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా మసులుకోవాలని ప్రతి విషయాన్ని తెలుసుకొని మనం తీసుకునే నిర్ణయం వ్యక్తిగతంగాను కుటుంబ పరంగాను చట్ట పరంగాను ఏమైనా సమస్యలు వస్తాయా అని ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు లేకుండా ఉజ్వల భవిష్యత్తు కు ఎదగడానికి కావలసినటువంటి నిర్ణయాలు తీసుకుంటూ వాటిని అమలు పరుస్తూ తమ జీవితాలను ఉన్నత స్థితికి, సత్ ప్రవర్తనతో ,మంచి ఆశయాలతో, ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం మహిళా పోలీస్ లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌసియా బేగం, హేమలత హై స్కూల్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు కోట్ల రూపాయలు దుర్వినియోగం

మొదటి పేజీ తరువాయి

రావడం తూతూ మంత్రంగా రికార్డులు చూడటం ఆయన ముడుపులు తీసుకొని వెళ్లడం పరిపాటి అయినది. దీని తర్వాత గఫూర్ అనే వ్యక్తి కార్యదర్శిగా నియమితులయ్యారు. అప్పటికే అసెంబ్లీ ఎన్నికలు రావడంతో మూడు నెలలపాటు గఫూర్ సాహెబ్ ఎన్నికల విధులలో ఉండిపోయారు మూడు నెలలు మాత్రమే పంచాయతీలో కార్యదర్శిగా కొనసాగారు . నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత జిల్లా కలెక్టర్ కు పంచాయతీ అధికారికి పీలేరులో సుమారు మూడు కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని దీనిపై ఆడిటర్ల ద్వారా విచారణ జరిపించాలని ఫిర్యాదు చేశారు వెంటనే స్పందించిన కలెక్టర్ 8 మంది ఆడిటర్లను నియమించి సుమారు 20 రోజులు పాటు పూర్తిస్థాయిలో రికార్డులను తనిఖీ చేసి మూడు కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినట్లు తేల్చారు. ఇదే కాకుండా హబిబ్ భాష సర్పంచ్ గా ఉన్నప్పుడు అవసరంలేని పనులకు సైతం లక్షల రూపాయలు ఖర్చు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీలేర వచ్చిన సందర్భంలో గజమాలలతో లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. పంచాయతీ ఆవరణంలో గోశాలను ఏర్పాటు చేసి అనవసరమైన ఖర్చులను చేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఉన్న పనికిరాని వాహనాల సామాన్లు అన్ని పాలకవర్గ అనుమతి లేకుండా మూడు ట్రాక్టర్లతో గ్యారేజికి తొలి లక్షల్లో డబ్బులు సంపాదించుకున్నారు. ఈ మూడు కోట్ల దుర్వినియోగంలో వరప్రసాద్, రెడ్డి ప్రసాద్ రెడ్డి, గఫూర్ సాహెబ్, సర్పంచ్ హబీబ్ భాష, ఉప సర్పంచ్, జీనత్ షఫీ లు దోషులుగా ఉన్నట్టుగాను వారికి నోటీసులు ఇచ్చారు. వీరు ఇచ్చే బదులను బట్టి అధికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ఇదిలా ఉండగా మదనపల్లి డివిల్పిఓ ప్రతి మూడు నెలలకు ఒకసారి గంట రెండు గంటలు ఉండడం వెళ్లిపోవడం జరిగింది. అప్పట్లో ఆయన ఎందుకు తనిఖీ చేయలేదు అనే విషయం సర్వత్ర వినిపిస్తున్నది.

# మరుగుదొడ్లు అందుబాటులో లేక ఇబ్బందులు



తొండూరు మేజర్ న్యూస్ బహిరంగ మల,మూత్ర విసర్జన లేకుండా చేయడానికి అటు ప్రభుత్వం,ఇటు అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.ఏ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో ఆ సంకల్పం తొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అభాసు పాలవుతోంది. కార్యాలయంలో మరుగుదొడ్లు అందుబాటులో లేక పోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు,కార్యాలయ మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వాయిదా వేయలేని ఈ పనిని పురుషులు ఎక్కడపడితే అక్కడ మల విసర్జన చేస్తున్నారు.ముఖ్యంగా మహిళల పరిస్థితి వర్ణణాతీతం. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళ అధికారులు సిబ్బంది మరుగు దొడ్లు అందుబాటులో లేక తీవ్ర ఇక్కట్లకు ఎదురుకోంటున్నారు. సర్వసభ్య సమావేశాల సమయంలోను మహిళ ప్రజా ప్రతినిధులు,ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నార్ను మండల పరిషత్ కార్యాలయంలో మరుగు దొడ్లు నిర్మించాలని మహిళా అధికారులు సిబ్బంది కోరుతున్న వారి ఆవేదన అరణ్య రోదనగానే మిగిలిపోతుంది.కనీసం మహిళల కోసమైనా మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపడతారో లేదో చూడాలి మరి.

# అందెల మల్లీశ్వరికి వైవియూ డాక్టరేట్



కడప వైవీ యూ మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం అప్లైడ్ మేథమేటిక్స్ స్కాలర్ అందెల మల్లీశ్వరికి వైవియు డాక్టరేట్ ను ప్రదానం చేసింది. అప్లైడ్ మ్యాథమెటిక్స్ సహ ఆచార్యులు డాక్టర్ బి.శ్రీని వాస రెడ్డి పర్య వేక్షణలో "హీట్ ట్రాన్స్‌ఫర్ కేరక్టర్ స్టిక్స్ ఆఫ్ నానోఫ్లూయిడ్స్ ఇన్ డిఫరెంట్ కాన్ఫిగ రేషన్స్" అనే అంశంపై అందెల మల్లీశ్వరి విశ్వవిద్యాలయానికి థీసిస్ సమర్పించారు. సదరు థీసిస్‌కు డాక్టరేట్ అర్హత ఉన్నట్లు నిపుణుల కమిటీ నిర్ధారించడంతో వైవియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్ ఈశ్వర్ రెడ్డి డాక్టరేట్ నోటిఫికేషన్ జారీ చేశారు. మల్లీశ్వరి రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా మల్లీశ్వరిని వైవియు ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి, అప్లైడ్ మ్యాథమెటిక్స్ అధ్యాపకులు, స్కాలర్లు అభినందించారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో కేజీబీ విద్యార్థులు



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో చదువుతున్న విద్యార్థినిలు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ సరస్వతి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన వివరాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటిలోని, మాసాపేట జడ్పీహెచ్ ఎస్ స్కూల్ నందు జరిగిన జిల్లాస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొని విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని అన్నారు, ఈనెల 17, 18,19 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఇంటర్ విద్యార్థులు ఎల్ నవీన, ఎంలక్ష్మి పాల్గొంటారని తెలిపారు, కార్యక్రమంలో పిఈటి సంతోషికుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం సీసీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పట్టణంలో చాలా హాస్టల్లో బిల్డింగులు శిథిలా స్థితిలో ఉన్నాయని, తాగునీటి సమస్య ఉందని కనీసం వాచ్‌మెన్లు కొన్ని హాస్టల్లో లేరని వెంటనే పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థి నాయకులు నందకిషోర్, పవన్ తేజ్, రాంప్రసాద్, దినేష్ కార్తీక్, శ్రీహరి, భరత్, సంతోష్, చైతన్య

# కాలువలో డ్రైనేజీ నీరు వదలడంపై చర్యలు చేపట్టిన అధికారులు



చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని స్థానిక రాజుల కాలనీ నుండి జాతీయ రహదారి వరకు కేసి ఉపకాలువలో కాలువ కు ఇరువైపుల ఉన్న గృహాలు నుండి డ్రైనేజీ నీరు కేసి ఉప కాలువలో వదులుతున్న నివాసాల యజమానులు పై చర్యలు తీసుకో నున్నట్లు పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా సోమవారం నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి డ్రైనేజీ నీరు వదులుతున్న ఇళ్ల వద్దకు వెళ్లి డ్రైనేజీ నీటి కొరకు సంపులు ఏర్పాటు చేసుకోవాలని హెచ్చరించారు. కేసి కాలువలో డ్రైనేజీ నీరు వదులుతుండంతో నీరు కలుషితం అవుతుందని దిగివ ప్రాంత గ్రామాల రైతులు ఫిర్యాదుతో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు జమాల్ వలి, బాషా పాల్గొన్నారు.

# 4 ఎల్ఐసి నూతన పాలసీలు ప్రారంభం!

**ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జీకే ఆర్వి రవికుమార్**



కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్ దేశంలోని 18-45 సంవ త్సరాల వయసున్న యువత అవ సరాలకు అనుగుణంగా ఎల్ఐసి కొత్తగా యువటర్మ్ పాలసీ, యువ డిజిటర్మ్ పాలసీ, యువ క్రెడిట్ లైఫ్ పాలసీ, యువ డిజి క్రెడిట్ లైఫ్ పాలసీలను మంగళవారం ప్రారం భించిందని కడప సీనియర్ డివిజ నల్ మేనేజర్ రవికుమార్ ప్రకటించారు. దీనికి డివిజన్‌లో తొలిరోజే అన్ని బ్రాంచిలలో, సాటిలైట్ ఆఫీసుల్లో స్పందన లభించిందన్నారు. ఈ పాలసీ లను, టర్మ్ పాలసీలుగా, క్రెడిట్ లైఫ్ (మార్టగేజ్) పాలసీలుగా అందిస్తున్నామని అన్నారు. తక్కువ ప్రీమియంతో, 5 కోట్ల గరిష్ఠ బీమా మొత్తంతో ఆన్లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో ఈ పాలసీలు అందుబాటులో ఉంటా యన్నారు. ప్రీమియం చెల్లింపు వ్యవధి 15 ఏళ్ల నుండి, 40 సంవత్సరాల వరకు ఎంచుకోవచ్చని అన్నారు. గరిష్ఠ మెచూరిటీ వయసు 75 ఏండ్లు మించరాదని అన్నారు. సింగి ల్ ప్రీమియం, సంవత్సర, అర్ధ సంవత్సర కంతుల్లో ప్రీమియం చెల్లించవచ్చని అన్నారు. నేటి యువత ఈఎంఐలు కడుతూ హౌస్‌లోన్, కార్‌లోన్ తీసు కోవడం పరిపాటిగా మారిందని వీరికి ఈ పాలసీలు కొలాటరల్ సెక్యూరిటీగా పనికొస్తాయని అన్నారు.ఈ పాలసీ ప్రారంభ, పరిచయ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్‌రావ్ మాట్లాడారు. సేల్స్ మేనేజర్ సాల్మన్ రాజు, ప్రోడక్ట్ మేనేజర్ రామకృష్ణ, ఇతర మేనేజర్లు సత్య ప్రసాద్, రాము నాయక్, సంఘాల ప్రతినిధులు చంద్రపాల్, రఘునాథ రెడ్డి పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుని కలిసిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు బిజెపి శాసన సభ్యులు చదిపి రాళ్ళ ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ చెదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుని సోమవారం కలిసి నియో జకవర్గ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. వైసిపి గవర్నమెంట్‌లో రాష్ట్రఅభివృద్ధి అటకెక్కిందని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే చంద్రబాబు నాయుడు విజన్ చాలా అవసరమని తెలియ జేశారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ లోటుతో నడుస్తున్న లోటు బడ్జెట్ను కుర్చ దానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి నిధులు రాబట్టడానికి కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు ఏర్పాటు చేస్తామని జమ్మలమడుగులో స్టీల్ ప్లాంట్, సోలార్ ప్రాజెక్ట్, సిమెంట్ పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి జమ్మల మడుగు అసెంబ్లీ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ తరఫున ఎప్పటికీ కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తానని తెలియజేశారు.

# మాది చేతల ప్రభుత్వం

ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ మా ఎన్డీఏ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా మాటల, కోతల ప్రభుత్వంకాదని చేతల ప్రభు త్వం అని రైల్వే కోడూరు అభివృద్దే ధ్యేయంగా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. మూడునెలలుకే అభివృద్ధి గురించి కథలు చెప్పే నాయకులు మూడు, నాలుగుసార్లు గెలిపిస్తే ఏమి చేశారో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోనే రైల్వే కోడూరును అత్యంత ఆదర్శవంత మయిన నియోజక వర్గంగా తీర్చి దిద్దుతామన్నారు. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అభివృద్ధి గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నదని ఎద్దేవా చేశారు. కొరముట్ల తన ఉనికిని కాపాడుకోడానికి పచ్చి అపద్దాలు మాట్లాడుతున్నారన్నారు 1600 కోట్లు అభివృద్ధికి తెచ్చామన్న వారు ఎక్కడ అభివృద్ధి జరిగిందో ప్రజలకు చూపాలన్నారు. సొంత ఊరికి బ్రిడ్జి 16కోట్లు అంటూ ఊదరగొట్టే వాళ్ళు 11 కోట్ల 50లక్షలు, జీఎస్టీతో కలిపి అని తెలుసుకోవాలని కనీసం చేసిన పనికి 2కోట్లు బిల్లు కూడా చేయించ లేని అసమర్థపరిపాలన కొరముట్ల దని, వీళ్లకు కమీషన్ల దెబ్బకు రైల్వేఅండర్ బ్రిడ్జి కాంట్రాక్టర్ పరారయ్యాడన్నారు ఇలాంటి పచ్చి నిజాలను ప్రజలు గ్రహించి వైసీపీ పార్టీని చిత్తుగా ఓడించారు అన్నారు కార్యక్రమంలో జోగినేని మణి, పగడాల వెంకటేష్, సర్పంచ్ సంయుక్త, పగడాల చంద్ర శేఖర్, రమేష్, నాగరాజ, పసుపులేటి రమణ, రాగిపాటి విజయ్, వెంకటయ్య, రవి, ప్రేమ్ పాల్గొన్నారు

# ఉత్కంఠ భరితంగా మండల సమావేశం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో మంగళ వారం వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం 21 పంచాయతీలలోని సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొని ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రజా సమస్యలను ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దృష్టికి తీసుకొచ్చారు. అనం తరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఉన్నదని పూర్తి స్థాయిలో ప్రజా సమస్యలను పరిశీలిస్తామని పరిష్కరిస్తామని అన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎన్నికల సమయంలో ప్రజా సమస్యలు ఎలక్షన్ కోడ్ అమలలో ఉన్నందున పరిష్కరించలేకపోయామని రా నున్న రోజుల్లో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సహకారంతో ప్రజా సమస్యలను పరిష్క రిస్తామని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్య ఆర్డబ్ల్యూఎస్, ఐసిడిఎస్ ఆర్ అండ్ బి, సమస్యలు వివరాలను ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పరిశీలించి పెండింగ్లో ఉన్న మౌలిక వసతులను వెంటనే పూర్తి చేసేందుకు సహాయసహకారాలు అందిస్తా మన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి పాలకోట రత్నమ్మ, మండల స్థాయి అధికారులతో పాటు సర్పంచులు దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రహ్మణ్యరాజు, రామకృష్ణ, సుబ్బయ్య, బుదుగు శివయ్య, ఎంపీటీసీలు బాలఅంజనేయులు, రౌఫుఫ్, వైయస్ అన్వర్ భాష, మంజుల, మహేశ్వర్ రెడ్డి, లత పాల్గొన్నారు, అనంతరం రైల్వే కోడూరు సిఐలు బాబు, సురేందర్ రెడ్డి, ఎస్సై డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేశారు.

# ఆర్.సి.యం ఎయిడెడ్ పోస్టులలో అర్హులకు న్యాయం చేయండి



కలసపాడు. మేజర్ న్యూస్ ఆర్‌సియం ఎయిడెడ్ పోస్టులలో అర్హులైన వారికి న్యాయం చేయాలని కడప జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి ఏడి మునీర్‌కు ఆర్‌సిఎం అన్‌ఎయిడెడ్ ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఆర్‌సిఎం ఎయిడెడ్ స్కూల్లో అన్ ఎయిడెడ్ టీచర్ గా పని చేస్తూ అన్ని రకాల అర్హతలు కలిగి ఉన్న మాకు న్యాయం చేయాలని అర్హత లేని వారు మాకు జరగకుండా అడ్డుకుంటున్నారని దీనిపై అధికారులు విచారణ జరిపి త్వరిత గతిన న్యాయం చేయాలని అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయులు డిప్యూటీ డివో రాజగోపాల్ రెడ్డి కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ చేసి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# చుండూరు మృతివీరులకు ఘన నివాళి



పీలేరు మేజర్ న్యూస్ తర తరాలుగా కొనసాగుతున్న శ్రమ దోపిడి, వర్ణ వివక్ష, కుల వివక్ష, లైంగిక హింసలకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనా పోరాటాల్లో అసువులు బాసిన చుండూరు దళిత అమృత వీరులకు పీలేరు మాల మహా నాడు కార్యాలయంలో కొవ్వొత్తులు వెలిగించి పుష్పాలతో ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల, మాట్లాడుతూ దోపిడీదారులే పాలకులుగా, హంతక వర్గమే అధికారులుగా కొనసాగుతున్న నేటి వ్యవస్థలోబాధితులకు న్యాయం దక్కడం లేదన్నారు. అనేక కేసులలో నిందితులకు సరైన శిక్షలు పడ కుండానే వీగిపోతున్న పరిస్థితి ఆ కోవకు చెందినదే ఆంధ్రప్రదేశ్‌లోని చుం దూరు ఘటన అందుకే దేశం ఎంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుందో వర్ణించ జాలం ఇదేవిధంగా కొనసాగితే దేశం మరింత బలహీనపడే అవకాశం చాలా ఉన్నదని చాలా స్పష్టంగా తెలుస్తోంది ఇప్పటికైనా పాలకులకు జ్ఞానో దయం కలిగి నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించక తప్పు చేసిన వారిపై ఉక్కుపాదం మోపి వ్యవస్థల ఉనికి అస్తిత్వం మనుగడను ఎవరికి వారు బాధ్యతగా కాపాడే ప్రయత్నం చేయాలని సూచిస్తూ చుండూరు మృతవీరులకు కన్నీటి నివాళులు ఈ సందర్భంగా అర్పించడమైనది కార్యక్రమంలో రాయల సీమ జిల్లాల కార్యదర్శి సుభాష్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, సీనియర్ నాయకులు కె.గట్టప్ప, మండల ఉపాధ్యక్షులు లోకనాథం, మండల కార్యవర్గ సభ్యులు తుమ్మలరవికుమార్, దుబ్బా వెంకటరమణ, ఎ రెడ్డప్ప పాల్గొన్నారు.

# మహిళలకు అత్యంత ప్రీతికరమైంది శ్రావణమాసం



మైలవరం మేజర్ న్యూస్ మహిళలకు ఎంతో పవిత్రమైనది శ్రావణ మాసం. ఆధ్యాత్మికంగా లక్ష్మీప్రదమైన మాసం శ్రావణ మాసం. ఈ మాసంలో లక్ష్మీదేవిని ఆరాధించే వారికి సకల సంపదలు చేకూరుతాయి. ఈ మాసంలో వచ్చే వరలక్ష్మీ వ్రతం ఆచరించే వారికి కోరిన కోరికలు నెరవేర డంతో పాటు శుభ ఫలితాలను లక్ష్మీమాత అనుగ్రహిస్తుంది. ముఖ్యముగా సోమ,శుక్రవారం లక్ష్మీదేవికి చాలా ఇష్టమైన రోజులు. ఈ రోజుల్లో ఉదయం సాయంత్రం ప్రతి మహిళ తమ గృహాల్లో దీపారాధన చేయడం వలన మహిళ లకు దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్టైశ్వర్యాలు లక్ష్మీదేవి ప్రసాదిస్తుంది. శ్రావణ అష్టమి, నవమి,ఏకాదశి త్రయోదశి, చతుర్దశి, అమావాస్య, పూర్ణిమ, వంటి తిధులు లక్ష్మీ పూజకు శ్రేష్టమైనవి. భారతీయ సంస్కృతి సంప్రదాయా లలో శ్రావణమాసం అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. ఈ మాసంలో అందరి ఇల్లు మామిడి తోరణాలతో పసుపు గడపలతో, ముత్తయిదువుల రాకలతో, ప్రతి గృహం కళకళలాడుతూ ఉంటుంది. నెలరోజుల పాటు ఉదయం సాయంత్రం ప్రతి ఆలయంతో పాటు ప్రతి గృహం భగవన్నామ స్మరణములతో మారు మ్రోగు తాయి. మహావిష్ణు జన్మ నక్షత్రం, పౌర్ణమి రోజున చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అనే పేరు వచ్చింది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి.

# కలెక్టర్, ఎస్పీలతో సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: రాష్ట్ర రాజధాని అమరావతి సచివాల యం 5వ భవనంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఉపముఖ్య మంత్రి కె.పవన్ కళ్యాణ్ నిర్వహించిన రెండవ రోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రిలు వేర్వేరుగా జిల్లాలోని పలుఅంశాలపై వారితో సమీక్షిం చారు. సమావేశంలో వారితో పాటు ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా, సిసిఎల్ఏ జి.జయలక్ష్మి, పలువురు ప్రత్యేక ప్రధాన కార్య దర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యద ర్శులు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు

# వినయ్ కుమార్‌కు ఎస్ఎఫ్ఐకి సంబంధం లేదు

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ ఆగష్టు 6 :జమ్మల మడుగులో వినయ్ కుమార్ అనే వ్యక్తి ఎస్ఎఫ్ఐ పేరు చేప్పుకుంటు చెలామణి అవు తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎస్ఎఫ్ఐకి వినయ్ కుమార్‌కు ఎలాంటి సం బంధం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక సాయి పర మేశ్వర కళాశాల వద్ద ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పట్టణంలో వినయ్ కుమార్ ఎస్ఎఫ్ఐ పేరు చెప్పుకుంటూ చలామణి అవుతున్నాడాని తమ దృష్టికి వచ్చించని వినయ్‌కుమార్ డిసెంబం ‌లో ఎస్ఎఫ్ఐ నుండి రిలీవ్ అయ్యాడని వారు తెలిపారు. అయిన కూడా అతను ఎస్ఎఫ్ఐ పేరు చెప్పుకుంటూ విద్యాసంస్థల యాజమాన్యాల దగ్గరకు వెళ్లడం సరికాదని వారు అన్నారు. పట్టణంలోని విద్యాసంస్థల యాజమాన్యా లు గుర్తిచాలని వారు కోరారు. కార్య క్రమంలో ఈర్షద్, వలి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బాధితులు



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ మండలం దలవాయిపల్లి గ్రామ కాపు రస్తులు ఇటీవల పుత్ర వియోగానికి గురైపోయిన శెల్వం కుమార్ వారి కుటుంబ సభ్యులతో కలిసి, మంగళవారం కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ను కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్క వరలక్ష్మమ్మ గార్లను కలిసి, వారికి జరిగిన ఆపదలో సహాయం చేసి ఆదుకోవా లని అభ్య ర్థించారు. వివరాలు ఇలా ఉన్నాయి. జూలై 31న పుల్లంపేట మండలం దల వాయిపల్లి గ్రామ నివాసి రాజపోయిన సెల్వం కుమార్ తల్లికి ఆపరేషన్ చేయించడానికి తిరుపతికి తీసుకు వెళ్ళాడు. ఇంటి వద్ద అతని సతీమణి బిందు ప్రియ, కుటుం బ సభ్యులు ఉన్నారు. జాన్ వెస్లీ అనే బాలుడు ఉన్నారు .అతను ఆడుకుంటూ బాత్రూం వైపు వెల్లి గోడ తాకగానే అప్పటికే ఆ గోడ విద్యుత్తు ప్రసరించి ఉండటంతో బాలుడికి విద్యుత్ షాక్ కొట్టి మరణిం చాడు .జరిగిన ప్రమాదం చూసి కుటుంబ సభ్యులందరూ విలపించారు. ఈ విష యం పత్రికల్లో కూడా ప్రచురితమయ్యింది.బాధిత తల్లిదండ్రులు పేద కుటుంబానికి చెందినవారు. తండ్రి సెల్వం కుమార్‌కు ఆటో ఒకటే జీవనా ధారం అందువల్ల తనకు జరిగిన ప్రమాదంలో సహాయం చేసి, ఆదుకోవాలని వారు ఎమ్మెల్యే గారికి ఇచ్చిన అభ్యర్థనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండలం తెలుగుదేశం నాయకులు దొంతు శివయ్య కోడూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య సెల్వం కుమార్ వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు హాజరుకండి

## – సబ్ కలెక్టర్,డీఎస్పీలకి ఉత్సవ కమిటీ ఆహ్వానం





మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం లో అన వాయితీగా కొన సాగుతున్న ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ సంబ రాలకు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ డీఎస్పీ డి.కొండ య్య నాయుడులను ఉత్సవ కమిటి ఆహ్వానించారు. మంగళవారం కమిటీ సభ్యు లు వారిని మర్యాద పూర్వ కంగా కలుసుకొని మదన పల్లి పట్టణంలో గడిచిన 14 సంవత్సరాల నుండి కొనసాగిస్తున్న వేడుకలు ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి,స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ వేడుకలు స్వతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల త్యాగాల స్ఫూర్తిని యువతలో నింపి భారత మాత సేవకు కార్యోన్ముఖులను చేయడం ఈ వేడుకలు ముఖ్య ఉదేశ్య మన్నారు. వేడుకల్లో ప్రయివేటు పాఠశాలు,కళాశాలలతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సంయుక్తంగా పాల్గొంటున్నాయని తెలిపారు.ఈ నెల 14వ తేదీ రాత్రి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దహనం కేసు పురోగతి ఏమైంది...?

## దోషులకు శిక్ష విధించడంలో జాప్యమెందుకు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : గత నెల 21వ తేది ఆది వారం అర్థ రాత్రి మదనపల్లి సబ్ కలెక్టరేట్లో జరిగిన ఫైళ్ల దహనం మదనపల్లి రెవిన్యూ డివిజన్ చరిత్ర లోనే చీకటి దినమని మదనపల్లె కాంగ్రెస్ కమిటీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భం గా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఎంతో విలువైన ప్రభుత్వ ఫైళ్లు అగ్నికి ఆహుతి వెనుక కుట్రకోణం ఉందని రాష్ట్ర డీజీపీ,సిఐడి చీఫ్,రెవెన్యూ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి నిగ్గు తేల్చారని గుర్తు చేశారు.దీనిపై రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసో డియా తీసుకున్న ఒక సంచలన నిర్ణయం మదనపల్లి డివిజనులోని భూకబ్జాల బోగోతాలను బయటపెట్టిందని, అనంతరం ఇద్దరు ఆర్‌డిఓలు, ఒక సీనియర్ అసిస్టెంటును సస్పెండ్ చేయ డం, నింది తులుగా పలువురిపై కేసులు నమో దు చేసినట్లు మీడియా ద్వారా వెల్లడవుతోందన్నారు.అయితే ఇప్పటి వరకు ఫైళ్ల దహనం కేసులో ఎవరినీ అరెస్టు చేసిన దాఖలాలు లేవుని, అసలు దోషులను కూడా ఇంత వరకు ప్రభుత్వం గుర్తించలేదని ఆరోపిం చారు. సంఘటన జరిగి 15 రోజులు దాటినా సరైన చర్యలు తీసుకు న్నట్లు నిర్ధారణ కాలేదని, వందలాదిగా బాధితులు నేటికి అర్జీలు చేతపట్టుకొని సబ్ కలెక్టరేట్ కార్యాల యం చుట్టూ తిరుగు తున్నారని,అయినా భూ బాధితులకు ఏ విధమైన హామీ దొరక లేదన్నారు. కావున మదనపల్లికి మాయని మచ్చలా ఫైళ్లు దహనం చేసిన అసలు దోషులను తొందరగా గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మీనా కుమారి,మహబూబ్ పీర్, ఈశ్వరమ్మ, ముబారక్ ఖాన్ తోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

మదనపల్లె రూరల్ మేజర్ న్యూస్ : మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరం గా ఉండాలని డీఎస్పీ డి.కొండయ్య నాయుడు హితవు పలికారు. మంగళవారం మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మత్తు పదార్థాలు వాటి పర్యావసనాలపై విద్యార్థు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మదనపల్లి డీఎస్పీ కొండయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వాడకూడదని,దానివల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని,భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందన్నారు. అంతేకాకుండా డ్రగ్స్ వాడటం వలన జైలు శిక్ష అనుభవించాల్సిన అవసరం ఉందని,అలాగే కొత్తగా కాలేజీకి వస్తున్న జూనియర్ విద్యార్థులను రాగింగ్ చేయకూడదని వారిని సోదర భావంతో ఆహ్వానించాలని,ఒకవేళ ఏ విద్యార్థి అయినా ర్యాగింగుకు పాల్పడితే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులందరితో ర్యాగిం గ్ చేయమని డ్రగ్స్ వాడకూడదని వాగ్దానం చేయించారు.ఆదిత్య కళాశాల డ్రగ్స్ రహిత ర్యాగింగ్ రహిత కళాశాలని అభినందించారు. అనం తరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వలన విద్యార్థి మనోధైర్యాన్ని కోల్పోయి ఆరోగ్యం క్షీణి స్తుందని, దానివల్ల తమ తల్లిదండ్రులు ఎంతో బాధపడతారన్నారు. కార్య క్రమంలో మదనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేత

## నగర పంచాయతీ కమిషనర్

జమ్మలమడుగు మేజర్ న్యూస్ ఈనెల 9, 10వ తేదీల్లో పట్టణ ప్రజలకు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు జమ్మలమడుగు నగర పంచాయతీ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలి పారు. జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని దొమ్మర నంద్యాల వద్ద ఉన్న నీటి ట్యాంకులను శుభ్రం ట్రీట్ మెంట్ ప్లాంట్ కు సంబంధించిన రిపేరు పనులు ఉన్నందున నీటిని సరఫరా నిలిపి వేస్తున్నా మని తెలిపారు. పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన కోరారు. నీటి సరఫరా నిలుపు వేయు ఏరియాలో ఎంపీడీవో ఆఫీస్ రోడ్డు, అమ్మవారి శాల వీధి, అంబ భవాని వీధి, మచ్చర్ల వీధి, చాకలి వీధి, కమ్మరి వీధి, మార్వాడి వీధి, గడ్డ వీధి, డొంక వీధి, దుత్తలూరు నగర్, రోటరీ నగర్, సొసైటీ కాలనీ, నేతాజీ నగర్, ఎత్తవు వారి కాలనీ, బ్యాంకు కాలనీ, దిగువ పట్నం కాలనీ, లక్ష్మీ నగర్, వెంకటేశ్వర కాలనీ, భాగ్యనగర్ కాలనీ, రామిరెడ్డి పల్లె రోడ్డు, పెద్దపసుపల మోటు, టీచర్స్ కాలనీ అని తెలిపారు.

## విచ్చలవిడిగా ప్రభుత్వ భూమి భూ బకాసురుల కబ్జా

మొదటిపేజీ తరువాయి

భూములు లేని ప్రజలకు భూములు ఇచ్చిన దాఖలాలే లేవన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు అసైన్మెంట్ కమిటీని జరగలేదన్నారు. ఆ కమిటీలో నేను కూడా సభ్యునిగా ఉన్నా అన్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని అధికారులకు తెలిసినా కూడా తెలియనట్లు వ్యవహరించడంఏమిటని ఆయన అన్నారు. వందల ఎకరాల భూమిని భూ బకాసురులు జెసిబిల సాయంతో తయారు చేస్తూ ఉంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై కలెక్టర్ ను కలిసి సమగ్ర విచారణ జరిపించాలని కోరుతా అన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమానికి గురైన ఒక సెంటు కూడా భూమిని వదలకుండా మళ్ళీ ప్రభుత్వ పరం చేస్తామని ఆయన అన్నారు. గతంలో రెవెన్యూ అధికారులు భూ బకాసురులతో లాలూచీపడి వందల ఎకరాల భూములను వారి వశం చేయడం జరిగిందన్నారు. అలాంటి అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. విద్యుత్ అధికారులు కరెంటు లాగేందుకుఏ విధంగా అనుమతులు ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పట్టాదారు పాసుబుక్కులు లేకున్నా వందల మీటర్ల దూరంలో ఉన్న భూములకు కరెంట్ లైన్లు ఏవిధంగా లాగుతున్నారన్నారు. విద్యుత్ అధికారులు వారికి ట్రాన్స్ఫార్మర్లు ఏ విధంగా ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు ట్రాన్స్ఫార్వాల్ బిగించుకునేందుకు ఏ విధంగా అనుమతులు ఇచ్చారో వాటిపై కూడా సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలసి ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి అన్నాక్రుతం అవ్వడానికి సహకరించారో అలాంటి అధికారులను పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వ భూమి ఆక్రమ దారుణలపై చట్టపరమైన చర్యలు తీసుకోమని కొరుతామన్నారు. ఈ విషయంలో అధికారులను భూభకాసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి, రమణారెడ్డి, శివారెడ్డి, మహేంద్ర, పటాల బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేర ఎన్నికలు నిర్వహించాలి



పుల్లంపేట, మేజర్‌న్యూస్: ఈనెల 8వ తారీఖున ప్రతి పాఠశాలలోనూ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికను సజావుగా సక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి రిజర్వేషన్లను అనుసరిస్తూ పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎలా ఎన్నిక చేయాలి అనే అంశాలపై మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత ఉపాధ్యాయులందరికి జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, కమ్యూనిటీ మొబలైజింగ్ ఆఫీసర్ అయిన కరుణాకర్ సూచనలను విన్నారు. జిల్లా విద్యాశాఖ వారి సూచనలు పాటిస్తూ మండలంలోని ఏదైనా పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మండల విద్యాశాఖ అధికారుల వారికి తెలియజేయవలెను, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఎన్నికల్లో ఏమైనా సమస్యల తలెత్తే అవకాశం ఉంటే వెంటనే పోలీస్ వారికి, మరియు తహసిల్దార్ వారికి, గ్రామ సచివాలయ సిబ్బందికి వెంటనే తెలియజేసి తగిన సహాయక చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

### ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి



రాజుపాళెం, మేజర్ న్యూస్ : పిల్లల తల్లులు ప్రధానంగా తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రొద్దుటూరు రూరల్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.అరుణ కుమారి పేర్కొన్నారు. మంగళవారం టంగుటూరు వెంగళాయపల్లె గ్రామాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించి పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రాల్లో జరిగిన సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ పిల్లలకు జన్మనిచ్చిన గంటలోపే తల్లులు ముర్రుపాలను అందించాలన్నారు. ఆరు నెలల పాటు పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని సూచించారు పిల్లల ఆరోగ్యానికి ఎదుగుదలకు తల్లిపాలే ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి, విజయేశ్వరి అంగన్ వాడికేంద్రాల కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

### రాజకీయాలకతీతంగా నేతలు, అధికారులు వ్యవహరించాలి



రాజంపేట, మేజర్‌న్యూస్ : గతంలో విధుల నుంచి తొలగించిన మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో టిడిపి నేతలు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు మాట్లాడుతూ 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటివరకు మున్సిపల్ కార్యాలయంలో కార్మికులుగా పనిచేస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల కార్మికులను నిర్దాక్షిణ్యంగా తొలగించారని తెలిపారు. వైకాపా అధికారంలోకి రాక మునుపు ఎవరైతే విధులు నిర్వహిస్తుండేవారు వారిని మరల విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం టిడిపి రూరల్ అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు మరియు ఇతర టిడిపి నేతలు మున్సిపల్ కమిషనర్ రాంబాబును కలిసి వినతి పత్రం ఇచ్చేందుకు ప్రయత్నించామన్నారు. ఈఅంశం పరిశీలనలో ఉందన్న కమిషనర్ రాంబాబు మొదట వినతి పత్రం తీసుకోలేదని, కొంత సమయం దాటాక అది కష్టం మీద వినతిపత్రం స్వీకరించినట్లు వివరించారు. పేదల కడుపు కొట్టకుండా రాజకీయ నేతలు గానీ, అధికారులు గానీ కుల, మత, వర్గ, రాజకీయాలకతీతంగా మానవతా దృక్పథంతో నిరుపేద కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని వివరించారు. ఇందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని, తాము ఎవరినీ కించపరచలేదని అన్నారు. మునిసిపల్ శాఖలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు ఉన్నారని గుర్తు చేశారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని అన్నారు. తమ డిమాండ్‌ను విజ్ఞతతో ఆలోచించి పరిష్కరించాలని కోరారు.

## తల్లి పాలలు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది

### ఐసిడిఎస్ సూపర్వైజర్ శంషాద్ బేగం



కమలాపురం మేజర్ న్యూస్ : తల్లిపాలల్లో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంషాద్ బేగం తెలిపారు మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని కొలిమి వీధి అంగన్వాడి సెంటర్లో లోని మొదటి సచివాలయం నందు తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి మురిపాలు బిడ్డకు పట్టించాలన్నారు తల్లిపాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు ఇలా పాలు తాపించడం వలన తల్లికి రొమ్ము గర్భాశయ క్యాన్సర్ మధుమేహం తదితర రోగాలు రాకుండా ఉంటాయన్నారు బిడ్డకు ఆరు మాసాలు వచ్చేవరకు తల్లిపాలే శ్రేయస్కరం అన్నారు తల్లిపాలే బిడ్డకు పకృతి ఇచ్చే సహజ సంస్కరమైన టీకా అని తెలిపారు వీటిపై ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాలన్నారు తల్లులు పడుకొని కాకుండా కూర్చొనే బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు ఒక సైడు పూర్తిగా పాలించిన తర్వాతనే మరో సైడు బిడ్డకు పాలు తాపాలన్నారు అలా చేయడం వలన తల్లి బిడ్డకు మంచి అనుబంధం ఏర్పడుతుందన్నారు కానుపుకు ముందు తీసుకునే ఆహారమే కాన్పు తర్వాత కూడా తీసుకోవచ్చని పండ్లు అధికంగా తీసుకుంటే ఆరోగ్యకరంగా ఉండవచ్చునని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, జ్యోతి రాణి, లక్ష్మీదేవి, గౌసియా ,వైష్ణవి ,వెంకటలక్ష్మి, కృష్ణవేణి, ఎల్లిబెత్ రాణి ,తదితరులు పాల్గొన్నారు.

## ఆధారం లేకున్నా ఆమోదముద్ర

మొదటిపేజీ తరువాయి

22ఏ లోంచి తీసేయడానికే కావాల్సిన ఆధారాలు లేనప్పుడు వాటిని ఎలా రిజిస్ట్రేషన్ చేశారనే ప్రశ్న తలెత్తుతోంది.

**రెవెన్యూ అక్రమార్కులకు అడ్డాగా అన్నమయ్య**

అన్నమయ్య జిల్లా ఏ టైంలో ఏర్పడిందోగానీ అక్రమాలు తారాస్థాయికి చేరిపోయాయి. ఆర్డీవోలు సైతం వీఆర్ కు పోవడం, సస్పెండ్ కావడం, కలెక్టర్ అంతటోడిపై కోర్టు ధిక్కరణ కేసులు నమోదు కావడం, ఆపై సస్పెండ్ కావడం, ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి సైతం ఆయనపై ఫిర్యాదులు పోవడం, విచారించి చర్యలు తీసుకోవాల్సిందిగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం, ఇటీవల మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసులో కీలకమైన రికార్డులు కాల్చివేయడం లాంటి పతాక స్థాయి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే వారం రోజుల క్రితం సీనియర్ జర్నలిస్టు ఆకేపాటి శివశంకర్ రెడ్డి రాజంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో అవినీతిపై ఆ శాఖ కడప డీఐజీకి ఫిర్యాదు చేశారు. కనీసం 50 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ఒకే కుటుంబానికి రిజిస్ట్రేషన్ చేసిచ్చారని ఆయన చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాల్సిందిగా డీఐజీ జిల్లా రిజిస్ట్రారును ఆదేశించారు. ఈ విషయాన్ని "సూర్య" పత్రిక డాక్యుమెంట్ నెంబర్లతో సహా వెలుగులోకి తేవడంతో ఆ వార్త ఈ నోటా ఆ నోటా పడి బాధితుల్లో చాలామందికి చేరింది. ఈ నేపథ్యంలో దొంగ డాక్యుమెంట్లపై బాధితుల్లోనూ, రెవెన్యూ కార్యాలయాల్లోనూ విస్తృతమైన చర్చ జరుగుతోంది.

**సీఎం ప్రకటనపై హర్షం**

రాష్ట్రంలో భూకబ్జాలు దారుణంగా జరిగాయని, వాటన్నింటిపైనా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించడంపై అన్నమయ్య జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పాటు రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సభ్యులుగా ఉండే ఈ కమిటీకి అన్నమయ్య జిల్లాలోనే పని అధికంగా ఉంటుందని, ఇక్కడి అక్రమాలు చూసి వాళ్లు కూడా ముక్కున వేలేసుకోవడం ఖాయమని చెప్పుకొంటున్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి అందరూ పని చేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆదేశించారు. పాపాఘ్ని నదిలో నీరు ఉన్నప్పటికీ వేంపల్లె పట్టణ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయక పోవడం దారుణమని సభ్యులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. త్రాగునీటి మోటర్లకు విద్యుత్ లైన్ వేసి త్రాగునీటికి కోసం టౌన్ ఫీడర్ కరెంటు సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కోరారు. రూ. 1.20 కోట్లతో రైతు బజారును నిర్మించారని వాటికి పంచాయతీ అధికారులు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డికి ఎమ్మెల్సీ ఆదేశించారు. రైతు బజారులో విద్యుత్ లైట్లు కూడా వేయాలన్నారు. రైతు బజారును త్వరలో ప్రారంభం చేయాలని సూచించారు. రైతు బజార్ నిర్మించింది రైతుల కోసమని దళారుల కోసం కాదన్నారు. పంట నష్ట పరిహారం ప్రతి రైతు ఈ క్రాఫ్ చేయాలని వ్యవసాయ శాఖ ఏఓ రాజేంద్రప్రసాద్ కోరారు. కౌలు రైతులకు 350 కార్డులు పంపిణీ చేశామన్నారు. మండలం వ్యాప్తంగా సబ్సిడీ పైపులు కోసం రైతులు డిడిలు తీశారని సబ్సిడీ పైపులు మంజూరు కాలేదని కాబట్టి పైపులు ఇప్పించే ప్రయత్నం చేయాలని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కోరారు. 650 మంది రైతులు డబ్బులు వెనక్కి ఇవ్వడమా, లేక పైపులు ఇవ్వడమా అనేది ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని ఎమ్మెల్సీ చెప్పారు. 2019 విధానాన్ని అమలు చేసి రైతులే భీమా డబ్బులు చెల్లించుకొనే విధంగా జరుగుతుందని, ప్రస్తుతం ప్రభుత్వమే పంటలకు భీమా చెల్లిస్తుందన్నారు. ఫామ్ హౌస్ ల నిర్మాణం కోసం రూ. 4 లక్షల నుండి రూ. 7 లక్షలకు పెంచాలని జడ్పీటీసీ కోరారు. రోడ్డు పనులు నిలిచి పోవడంతో దుమ్ము ధూళితో ప్రజలు అల్లాడు తున్నారని ఎంపిటిసి భారతి చెప్పారు. రూ.10.50 కోట్ల మేర బిల్లులు పెండింగ్లో ఉన్నందున సంబంధిత కాంట్రాక్టర్ వెళ్లి పోవడం జరిగిందని సంబంధిత శాఖ ఎఇ వెంకట రమణ వివరించారు. డ్రైనేజీ, రోడ్లపై కాంట్రాక్టర్లతో చర్చించడం జరిగిందని ఎమ్మెల్సీ అన్నారు. సిఎం దృష్టికి తీసుకెళ్లి సానుకూలమైన నిర్ణయం తీసుకోవడంతో పాటు రోడ్డు పనులు పూర్తి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. 18 మంది బాధితులకు గాను దాదాపు రూ. 3 కోట్లు నష్టపరిహారం రావాల్సి ఉందని ఎఇ తెలిపారు. పాత కరెంటు తీసి కొత్త కరెంటు స్తంభాలకు విద్యుత్ లైన్ పనులు చేయాలని విద్యుత్ అధికారులకు సభ్యులు కోరారు. ఉర్దూ కళాశాలకు బెంచీలు సరఫరా చేసి విద్యార్థులను కొత్త జూనియర్ కళాశాలలో విద్యా భోధన చేయాలని ఎంపిటిసిలు భారతి, కటిక చంద్ర శేఖర్, పఠాన్ రహంతుల్లాలు ఎమ్మెల్సీని కోరారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే గ్రీన్ అంబాసిడర్లలతో పారిశుధ్య పనులు చేయించాలని కార్యదర్శులను ఎమ్మెల్సీ ఆదేశించారు. నిజమైన రైతులకు అందరికి పథకాలు మంజూరు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన వాటికి బిల్లులు మంజూరు చేయాలని కోరారు. రైతు బజారులో విక్రయాలు చేసుకొనే రైతులకు ఎలాంటి గేట్ ను వసూలు చేయడం అనేది ఉండదని ఎస్టేట్ మేనేజర్ రుచిత పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి లక్ష్మి గాయత్రీ, ఎంపిడిఓ దివిజసంపతి, అగ్రికల్చర్ ఏడి అంబవరం ప్రభాకర్ రెడ్డి, సిఐ చాంద్ బాషా, విద్యుత్ శాఖ డీఇఇలు శ్రీకాంత్, గురుమోహన్ రెడ్డి, సిడిపిఓ వి.సునీత, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రమేష్ రెడ్డి, విద్యాశాఖాధికారి స్టాలిన్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దళిత వైసిపి నాయకులు కమిషనర్ పై కపట ప్రేమ ఆపాలి

**టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్**



రాజంపేట, మేజర్ న్యూస్ : ఓ దళిత నాయకుల్లారా ఒక్కసారి ఆలోచన చేయండి మునిసిపాలిటీ నందు 2019 వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక 15 మంది ఎస్సీలను ఉద్యోగాల నుంచి తొలగించగా మీరు ఆరోజు ఇక్కడికి వెళ్లి పోయారు నేడు ఎస్సీ సంఘాల పేరుతో వైకాపా నాయకులకు అనుకూలంగా ఉద్యమాలు చేయడం ఏంటని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇప్పటికైనా నిజా నిజాలు తెలుసుకొని కులాలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించాలన్నారు.తెలుగుదేశం పార్టీ దళితులకు పెద్దపీట వేస్తూ వస్తుందని తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ ఒక్క దళిత బిడ్డకు కూడా అన్యాయం జరగలేదన్నారు ఇటువంటి తప్పుడు కేసులకు మద్దతు ఇవ్వకూడదని ఆయన తెలిపారు. మా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అధికారిని వారి స్వార్ధ స్వలాభాల కోసం వైకాపా నాయకులు ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని,కమిషనర్ను బలి పశు చెయ్యొద్దని ఇటువంటి దుశ్చర్యలను చూస్తూ ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామదాసు,దళిత నాయకులు రామ్మోహన్, శివరామకృష్ణ, శివ శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాన్ రెడ్డి మృత దేహానికి నివాళులర్పించిన సాయి వికాస్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూాన్ : ఓబులవారివల్లి మండలం కొర్లకుంట పంచాయతీ వాస్తవ్యులైన ఎర్రబోలు నాన్ రెడ్డి పార్థవదేహానికి పూలమాలవేసి వారికి ఘన నివాళి అర్పించి రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఓదార్చారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకుల కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈ క్రాప్ పంట నమోదు చేసుకోవాలి



వేముల మేజర్ న్యూస్: వేముల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతు సోదరులందరూ ఖరీఫ్ 2024 సంవత్సరం కి సంబంధించి ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని వేముల మండల వ్యవసాయ అధికారి వి చెన్న రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం వేముల మండలంలోని పెద్దజుటూరు రైతు సేవ కేంద్రం పరిదిలో ఈ పంట నమోదు పక్రియా ను మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి పరిశీలించారు. వేముల మండలం లోని ప్రతి రైతు రైతు సేవా కేంద్రం అసిస్టెంట్ లను,రెవెన్యూ సిబ్బంది నీ సంప్రదించి రైతులు సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ పంట నమోదు చేస్తేనే ప్రభుత్వం అందించే పంటల బీమా గాని పంట నష్టపరిహారంగాని వర్తించే అవకాశం ఉంటుంది అని అన్నారు. అలాగే ఈ కేవైసీ కూడా తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. వేముల మండలంలో రేపటి నుండి అన్ని గ్రామాలలో ఈ పంట నమోదు ప్రారంభమవుతుందని అన్నారు. పంటలు సాగు చేసిన ప్రతి రైతు పొలానికి వెళ్లి వ్యవసాయ అసిస్టెంట్లు ఈ పంట నమోదు చేస్తారని తెలిపారు.పంట సాగు చేసిన సర్వే నెంబర్లోకి వెళితేనే ఈ పంట నమోదు చేసే కెమెరా ఆన్ అవుతుందని లేకపోతే కెమెరా ఆన్ కాదని వివరించారు. ఈ పంట పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ సాంకేతికను వినియోగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద జు టురు ఆర్ఎస్ కి ఇన్చార్జి శివప్రసన్న రైతులు పాల్గొన్నారు

## మాతృ మరణాలపై సమీక్ష



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని డిఎంఅండ్హెచ్ఓ ఛాంబర్ నందు డిఎమ్ హెచ్ వో నాగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల, టేకూరుపేట ,బిజినంచెర్ల, మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగుల కట్ట కు సంబంధించిన మాతృ మరణములపై సమీక్ష నిర్వహించారు. మాతృ మరణములకు గల కారణాలు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు ఉన్నత ఆసుపత్రి స్పెషలిస్టు వైద్యులతో చర్చించారు ఆయా ఆసుపత్రుల యందు అందించిన సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఆరోగ్య సిబ్బందితో ప్రమాదకర గర్భవతులను గుర్తించి తరచుగా ఫాలోఅప్ చేయవలెనని, జనన ప్రణాళిక గురించి తెలియజేయవలెనని తెలిపారు.రెండవ ప్రసవము తర్వాత పిల్లలు పుట్టకుండా ఉండటకు తాత్కాలిక మరియు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి గర్భవతులకు అవగాహన కల్పించవలెనని చెప్పారు మాతృ మరణములు సంభవించకుండా అన్ని స్థాయిల వారు సకాలంలో అందించడం వలన మాతృ మరణాల శాతము తగ్గించవచ్చునని చెప్పారు. ఈ సమావేశంలో డాక్టర్ హిమ దేవి డి సి హెచ్ గారు ,డాక్టర్ శేషు భూషణ రెడ్డి డిపిఎంఓ గారు, జి జి హెచ్ నుండి డాక్టర్ లక్ష్మి సుశీల స్త్రీ వ్యాధి నిపుణులు, డాక్టర్ సునీల్ అనస్థీషియా, డాక్టర్ కిషోర్ జనరల్ మెడిసిన్, డాక్టర్ సునీల్ దత్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ,అరుణ డి పిహెచ్ఎన్ఓ సిబ్బంది మరియు మాతృ మరణములు సంభవించిన సంబంధించిన వారి బంధువులు హాజరయ్యారు.

## శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం



సంబేపల్లి, మేజర్న్యూస్: సంబేపల్లి మండలం శెట్టిపల్లి గ్రామం పాలెం గడ్డ పాపన్న గారి పల్లెలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఈ సమస్యను గ్రామ ప్రజలు రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త బోరును వేయించడం జరిగింది. మంచినీటి సమస్యని తీర్చినందుకు ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సమస్యను తీర్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# పేదలకు అందని చౌక బియ్యం

### రెండు నెలలుగా ఇదే పరిస్థితి
### పట్టించుకోని అధికారులు

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెలా క్రమం తప్పకుండా పేదలకు చౌక బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. పేద ప్రజలు పట్టడన్నం కోసం చౌక బియ్యం ఎప్పుడు అందిస్తారని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. గత రెండు నెలలుగా పేదలకు అందాల్సిన చౌక బియ్యం అందడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. గతంలో చౌక బియ్యాన్ని వ్యాన్ లో తెచ్చి పంచేవారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో చౌక బియ్యం డీలర్ల దగ్గరికి వెళ్లి తెచ్చుకోవాలని గతంలో మాదిరి వ్యాన్ లో చౌక బియ్యం తెచ్చే పరిస్థితి లేదని వ్యానుకు సంబంధించిన వారు చెప్పడం జరిగింది. రేషన్ షాప్ ల వద్దకు వెళ్లి తెచ్చుకోవాలని తెలియపరిచారు. రేషన్ డీలర్లు మాత్రం మీ ఇల్ల దగ్గరికి వ్యాన్ వస్తుందని చెప్తున్నారు. వ్యాను రాలేదు. డీలర్లు రేషన్ ఇవ్వలేదని పేద ప్రజలు వాపోతున్నారు. కడప నగర పాలక పరిధిలోని 16 వ డివిజన్ మేరీ నగర్ గ్రామంలో గత రెండు నెలలుగా పేద ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల నుండి ఇదే పరిస్థితి నెలకొంది. అనేకమంది పేద ప్రజలు చౌక బియ్యం లేకపోవడంతో కేజీ 50 రూపాయలు పెట్టి కొనలేక అనేక సమస్యలు పడుతున్నారు. ఈ విషయమై రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదిని వివరణ కోరగా రేషన్ బియ్యం ఎక్కడైనా తీసుకోవచ్చని రేషన్ షాపుకు వెళ్లొచ్చు వేణు దగ్గర తీసుకోవచ్చని చెప్పడం జరిగింది.

## ప్రతి రైతు ఈ క్రాప్ చేయించుకోవాలి



చక్రాయపేట, మేజర్న్యూస్: ప్రతి రైతు తాము సాగు చేసిన పంటలు తప్పక నమోదు చేసుకోవాలని వ్యవసాయధికారి నావంత్ బాబు అన్నారు. ఖరీఫ్ -2024 సీజనులో సాగు చేసిన వ్యవసాయ, ఉద్యాన, మల్బరీ, పంటలను రైతులు వారి వారి రైతు సేవ కేంద్రాలలో రైతాంగానికి సేవ చేస్తున్న వ్యవసాయ, ఉద్యాన సహాయకుల ద్వారా ఈ క్రాప్ (పంట నమోదు) తప్పక చేయించు కోవాలి అని మండల వ్యవసాయాధికారి నవంత్ బాబు తెలుపడము జరిగింది. అందులో భాగంగా అంజలి మారెళ్ళమడక గ్రామ పరిధిలో వరి పంట, పంట నమోదు చేస్తున్న ప్రక్రియను పరిశీలించి, వరి పంటలో కాలిబాటల వలన ఉపయోగాలను, మరియు వరి నారు కొనలు తుంచి నాటడము వలన కాండము కత్తరించు పురుగును నివారించవచ్చు అని రైతులకి తెలుపడము జరిగింది





సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

## మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



చాపాడు మేజర్ న్యూస్ : ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం చాపాడు, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ కావ్య మాధురి ,డాక్టర్ ఓబులేసు ఆధ్వర్యంలో జిల్లా మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం "ఆశా సమావేశంలో" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశా మీటింగ్ లో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కవితా ప్రసన్న, జిల్లా ఎన్ సిడి సిడి, ఆర్ బిఎస్ కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మానసికంగా ఇబ్బంది పడేవారిని గుర్తించి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులు గమనిస్తూ వారిని మానసిక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేసే విధంగా చూడాలన్నారు ఒక వ్యక్తి తనలో తాను మాట్లాడుతూ ఏకాగ్రత లో ఆకస్మిక మార్పులు, స్పష్టంగా ఆలోచించడం లోను ,రోజువారీ కార్యకలాపాలు చేయడంలో ఇబ్బంది పునరాలోచన అహేతుకమైన ఆలోచనలు ,కోపం ,భయం, బాధ, విచారం, మొదలగు భావాలు నిరంతరంగా ఉండుట ఎవరితోనూ కలవకపోవడం మొబైల్ చూడటం వలన పిల్లల్లో వచ్చే శారీరక, మానసిక , రుగ్మతల గురించి వివరించారు. చాపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రపంచ మానసిక ఆరోగ్యం గూర్చి డాక్టర్ కవితా ప్రసన్న వివరించారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించాలన్నారు . ఈ ప్రోగ్రాం లో కేంద్ర ప్రభుత్వం వారు ప్రజల కోసం 14416లేక 1800-89-14416. అనే నెంబర్ కు కాల్ చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా సమగ్ర డిజిటల్ మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్ సంరక్షణ సేవలు లభిస్తాయని డాక్టర్ కవితా ప్రసన్న తెలియజేశారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్య శాలలో ఓపి నెంబర్ 06 లో మానసిక వైద్య సేవలకు కౌన్సిలింగ్ ఇస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ ఓబులేసు, శ్రీవాణి, కావ్య మాధురి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య,సూపర్ వైజర్స్ బాబూరెడ్డీ, సరస్వతీ, జడ్ పి హెచ్ ఏస్ హెడ్ మాస్టర్ గౌస్ మొద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు,ఆర్ బి ఏస్ కె మేనేజర్ నవీన్ సైకీయాలజిస్ట్స్ శిల్పా,రాధిక, సోషల్ వర్కర్ భాస్కర్, సుమన్ బాబు కేస్ వర్కర్ పవన్ కుమార్, యంఎల్ హెచ్ పి లు ,ఏఎన్ యం లు ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే కానీ చర్యలు ఉండవా!

### అనుంపల్లిఫారెస్ట్ చెక్‌పోస్టు దగ్గరలో స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ మరిచిన వైనం

చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూర్ రోడ్డు ఇటీవల జరిగిన ప్రమాదాలలో వ్యక్తులు కూడా మరణించడం జరిగింది ఇటీవల బాకరపురం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్పీడ్ బ్రేకర్లు లేక వాహనాన్ని స్లో చేసే విధానం ఉండి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదేమో నష్టం జరిగిపోయిన తర్వాత చర్యలు తీసుకోవడం సంబంధిత డిపార్ట్మెంట్ల వారికి అలవాటు అయిపోయింది ప్రస్తుతం ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వేసి సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం సంతోషం అయినప్పటికీ కానీ అనుంపల్లి దగ్గర ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీప ప్రాంతంలోస్పీడ్ బ్రేకర్లు వేశారు మార్కింగ్ మరిచారు అని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికీ ఇంతవరకు వాటి పైన ఎలాంటి చర్య తీసుకోకుండా ఉండడం నిర్లక్ష్యానికి అర్థం పడుతుంది ఇలా ప్రమాదాల జరిగితే కానీ నిర్ణయాలు తీసుకోరా అని విమర్శలు సంబంధిత డిపార్ట్మెంట్ పైన విమర్శలు వస్తున్నాయి చిట్వేలి లో పాత చర్చికి దగ్గర భారీ వృక్షము ఎండిపోయి ఉంటే తొలగించే వారు లేక సమీప ప్రాంత ప్రజలు భయాందోళనలో ఉన్నారుచిట్వేలి రాపూర్ రోడ్డు ఫారెస్ట్ చెక్ పోస్ట్ కు దగ్గరలో అనుంపల్లి గ్రామ సమీపంలో రోడ్ల భవనాల శాఖ వారు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు అంతవరకు బాగానే ఉన్నా వారు చేసిన చిన్న పొరపాటు చాలామందికి అక్కడ ప్రమాద గంటికలు మోగిస్తున్నాయి వర్షాకాలంలో సరిహద్దు ప్రాంతం నుంచి వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనదారులకు అవి సమస్యగా తయారయ్యాయి స్పీడ్ బ్రేకర్ లు ఉన్న విషయం తెలియక వారు వేగంగా ప్రయాణించడంతో బేస్తవారం సాయంత్రం జరిగిన ప్రమాదం అక్కడ ఉన్న ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది అదృష్ట వాస్తు చిన్న చిన్న దెబ్బలతో బయటపడ్డారు వెనక ఉన్న వ్యక్తి బైక్ మీద నుంచి వెంటనే కింద పడడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయపడ్డారు కానీ వెంటనే ప్రజలు అతని కి సహాయం చేసి మరలా అతనిని అదే బైక్లో ఎక్కించి పంపించారు ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ వారు చిన్న చిన్న తప్పిదాలే రేపటి పెద్ద ప్రమాదాలకు కారణం కాకుండా ఉండాలంటే తక్షణమే చర్య తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వాయనాడ్ పై కేంద్ర హెూం మంత్రి తప్పుడు ప్రచారం మానుకోవాలి

### ప్రజలు బిజెపిని వ్యతిరేకించినా మోడీలో మార్పు రాలేదు



కడప ఏడురోడ్లు మేజర్‌న్యూస్: వాయనాడ్ విషాదం పై కేంద్ర హెూం మంత్రి తప్పుడు ప్రచారం మానుకోవాలని, దేశ ప్రజలు బిజెపిని పూర్తిగా వ్యతిరేకించినా ప్రధాని నరేంద్ర మోడీకి సిగ్గు లజ్జ శరమూ ఏమాత్రం రాలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో విమర్శించారు. వయనాడ్ విషాదం కేరళలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, సవాళ్లను అధిగమించడానికి ప్రజలు ఒక వ్యక్తిగా ఏకతాటిపైకి వచ్చారనే వాస్తవాన్ని కేంద్ర బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం గుర్తించకపోవడం దురదృష్టకరమ న్నారు. ఉపశమనం అందిస్తూనే ప్రజల పునరావాసం కోసం ఎల్డిఎఫ్, సిపిఎం ప్రభుత్వం చేస్తున్న విస్తృత ప్రయత్నాలపై ఒక నివేదికను ప్రజల ముందు పెట్టిందన్నారు. ప్రభుత్వం కృషిని ప్రశంసించాల్సిన కేంద్ర ప్రభుత్వం దానికి భిన్నంగా, కేరళ ఎల్డిఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర హెూంమంత్రి వ్యాప్తి చేసిన తప్పుడు ప్రచారాన్ని సిపిఎం జిల్లా కమిటీ ఖండిస్తున్నది అని అన్నారు. ఆయన చేసిన వాదనలు తప్పుడు, అసత్యమైనవిగా నిరూపించబడ్డాయని చెప్పారు.

## ప్రజలు పరిసరాల పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చెట్వేలి మండలం వర్షాకాలం ప్రారంభమైన వేళ చిట్వేలే మండలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉన్నట్లయితే అక్కడ దోమలు ఎక్కువై మలేరియా డెంగ్యూ లాంటి జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి కచ్చితంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రభుత్వాలు వస్తే ఏమో చేస్తాయని ఆలోచన మనీ తన వంతుగా తన ఏం చేశాను తను ఉన్న ప్రదేశంలో నీరు నిల్వ ఉండకుండా ఉండే విధంగా చేసుకోగలిగితే దాదాపు సగం వరకు జ్వరాలకు దూరంగా ఉండవచ్చునని అలాగే ఆహారాలు తీసుకునేటప్పుడు అందులో ముఖ్యంగా ఆకుకూరలు గ్రుడ్లు పాలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు ఏదైనా ఆహారం తీసుకునేటప్పుడు కచ్చితంగా చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి కచ్చితంగా వీటన్నింటినీ ఆచరించినప్పుడు మీకు మంచి జరుగుతుందని యువ పారిశ్రామికవేత్త ఎస్ పి ఎస్ విద్యాసంస్థఅధినేత తెలియజేశారు

## అవినీతి,అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆగ్రహం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో తన పేరు లేదా పార్టీ పేరు చెప్పుకొని ఇసుక దందా నిర్వహిస్తే ఎంతటి వారైనా సరే కఠినంగా చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే షాజహాన్ బాషా హెచ్చరించారు.మంగళవారం తన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుకను పేదలకు ప్రభుత్వం ఉచితంగా అందుబాటులో ఇవ్వాలనే లక్ష్యంతో ఉందని,కేవలం రవాణా చార్జీలు చెల్లించి ఇసుక పొందే విధంగా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు.మదనపల్లిలోనే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం ఇసుకను పేదలకు ఉచితంగా అందించేలా కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలియజేశారు.మదనపల్లి పట్టణ శివారులోని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో ఇసుకను గత వైసిపి ప్రభుత్వంలో పెద్దఎత్తున అక్రమంగా తరలించడం జరిగిందన్నారు.ప్రస్తుతం తనకు చెడ్డపేరు తెచ్చే విధంగా కొంతమంది ఇసుకను తరలిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, తన పేరుతో ఇసుక తరలిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్, నాగూర్ వలి,నాదెళ్ల శివన్న షంషీర్,ఎస్.ఏ.మస్తాన్,తమ్మిశెట్టి రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ కత్తి లక్ష్మన్న, జోళపాలెం దేవేంద్ర (చిన్ని),జెసిబి వేణు, జెసిబి మధుసూదన్ రెడ్డి, బీదం గురునాథ్ యాదవ్, చెంద్రాయుడు, జీవి నాయుడు, బాబా, పూలకుంట్ల హరి, మంజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఈఈఈ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగము వారు కోర్ కంపెనీలలో ఈఈఈ విద్యార్థులకు అవకాశాలపై మంగళవారం అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వవిద్యార్థి సాయి చరణ్ రెడ్డి,ఇన్వర్టర్ ఇంజనీర్,ఎల్ అండ్ టి టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్,బెంగళూరు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మార్కెటులో ఈఈఈ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,విద్యార్థులు వాటి గురుంచి తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ,ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ పరిశ్రమ,ఆటోమేషన్ మరియు కంట్రోల్ సిస్టమ్స్,టెలికమ్యూనికేషన్స్ రంగాలపై దృష్టి సారించాలని,ఈ రంగాలలో మెరుగుగా ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఎలక్ట్రికల్ సర్క్యూట్‌లు,కంట్రోల్ సిస్టమ్స్,పవర్ సిస్టమ్స్ మరియు ఎలక్ట్రానిక్స్‌లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.వి.పవన్ కుమార్,విభాగాధిపతి,వెంకటేష్,సహాయ ఆచార్యులు,ఈఈఈ విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

### ఎస్ఐ ఎస్.కె.ఎం.హుస్సేన్



సుండుపల్లి మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని మిన్నంరెడ్డి కృష్ణారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై ఎస్ కే యం హుస్సేన్ గంజాయి మాదక ద్రవ్యలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా గంజాయి మాదకద్రవ్యాలను సేవించి యువత పాడవుతోందని గంజాయి మాదకద్ర వేల వల్ల మన ఆరోగ్యాలు పాడవడం తోపాటు అవే వేసనంగా మనకు తెలియకుండానే మన జీవితాలు మన చేతుల్లో లేకుండా పోయే పరిస్థితులు మాదకద్రవ్యాలు గంజాయి కి యువత దూరంగా ఉండాలని అలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు 1985 నుండి ఎన్ డి పి ఎస్ యాక్ట్ అమలులో ఉందని ఈ యాక్టు ప్రకారం గంజాయి అమ్మిన కొన్న సేవించిన పది నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష తప్పదు అన్నారు అన్ని దేశాల కంటే మన భారతదేశం లో యువత ఉందని యువతకు చెడు వ్యసనాలను ఇతర దేశాలు కుట్ర పన్నుతున్నాయని దీనిని యువత గ్రహించాలని అన్నారు అలాగే వాహనదారులు నియమ నిబంధనలను తప్పక పాటించాలని డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు ఆర్ సి ద్రౌపత్రాలు కలిగి ఉండాలన్నారు,ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు దేశవ్యాప్తంగా నియమ నిబంధనలు పాటించక పోవడం వల్ల భారతదేశంలో ఏడాదికి లక్ష 50వేల మంది చనిపోతున్నారని 3.5 మంది అవిటి వారిగా మిగులుతున్నారని దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే యువత చనిపోవడం బాధాకరమని అన్నారు,18 సంవత్సరాలు నిండని విద్యార్థులు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపేందుకు అనర్హులని అలాంటి వారు నడిపితే మీతో పాటు మీ తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలన్నారు, సినిమాలు చూసి యువత చెడు మార్గంలో నడవద్దని మంచిని మాత్రం గ్రహించి చెడును వదిలేయాలన్నారు,అలాగే ఈమధ్య కాలంలో సైబర్ క్రైమ్ నేరాలు అధికమయ్యాయని యువతను ఆకర్షించేందుకు అనేక యాప్లు అందుబాటులో ఉన్నాయని అలాంటి యాపుల్లో వచ్చే యాడ్స్ ను కానీ లింకులను గాని టచ్ చేస్తే ప్రమాదంలో పడినట్లేనని జాగ్రత్తగా ఉండాలన్నారు, ఆన్లైన్ లోను యాప్ లు బెట్టింగుల ద్వారా విద్యార్థులకు మోసపోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు,వ్యాయామ అధ్యాపకుడు నాగార్జున,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.